




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 22 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 306 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## కొమురవెల్లి మల్లన్న భక్తులకు గుడ్‌న్యూస్..



● 2లో

# అయోధ్య రాముడి అవతరణ నేడే

**మధ్యాహ్నం 12.20 గం.కు ప్రాణప్రతిష్ఠ**
**రామనామ స్మరణలో హిందువులు**
**ప్రధాని మోదీ ఆధ్వర్యంలో వేడుక**
**7 వేల మందికి పైగా అతిథుల హాజరు**
**అయోధ్యలో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం**
**రేపటి నుంచి భక్తులకు రామయ్య దర్శనం**



యావత్తు దేశం వేచిచూస్తున్న సుదీర్ఘ స్వప్నం మరికొన్ని గంటల్లో సాకారం కాబోతున్నది. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి అయోధ్య నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సోమవారం మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభమయ్యే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఒంటి గంటకు ముగియనున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా 7 వేల మందికిపైగా ముఖ్య అతిథుల సమక్షంలో ఈ మహత్తర కార్యం జరుగనున్నది. మంగళవారం నుంచి సాధారణ భక్తులకు బాలరాముడి దర్శన భాగ్యం కల్పించనున్నారు.రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 13 వేల మంది పోలీస్ సిబ్బందితో బహుళ అంచెల బందోబస్తు కల్పించారు. నిరంతర నిఘా కోసం 10 వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటుచేశారు. డ్రోన్లనూ రంగంలోకి దించారు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని భారత్‌లోనే కాకుండా విదేశాల్లోని పలు ఆలయాల్లోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. వాషింగ్టన్ డీసీ మొదలుకొని.. పారిస్, సిడ్నీ వరకు దాదాపు 60 దేశాల్లో హిందూ సంఘాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

అయోధ్య, జనవరి 21: ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠకు వేళయింది. సోమవారం మధ్యాహ్నం 12.20 గంటలకు మొదలై మధ్యాహ్నం ఒంటి గంటలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ముగుస్తుంది. రామమందిరంలో బాలరాముడి రూపంలో శ్రీరాముడు కొలువుదీరనున్నాడు. ప్రధాని నరేంద్ర మోదీ సహా 7 వేల మందికి పైగా ప్రముఖులు, అతిథుల సమక్షంలో ఈ మహత్తర కార్యం జరగనున్నది. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని లక్షల మంది టీవీలు, స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లలో వీక్షించనున్నారు. ఈ శుభ ముహూర్తాన దేశ విదేశాల్లోని హిందూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు.

వాషింగ్టన్ డీసీ నుంచి ప్యారిస్.. సిడ్నీ దాకా దాదాపు 60 దేశాల్లో విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అయోధ్యలో ఈ వేడుక కోసం శ్రీరామజన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు, అధికార వర్గాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. రామమందిరం మొత్తం పూలతో, విద్యుద్దీప కాంతులతో అలంకరించారు. అయోధ్య వీధులను సుందరంగా తీర్చిదిద్దారు. దేశంలోని 14 జంటలు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాలు పంచుకొంటున్నాయి. ఇప్పటికే ఈ నెల 16 నుంచి ప్రారంభమైన వేడుకలు.. మంగళవారం వరకు కొనసాగనున్నాయి.

భద్రతా వలయంలో అయోధ్య

ప్రాణ ప్రతిష్ఠ కోసం దేశంలోని అత్యంత ప్రముఖులు రానున్న నేపథ్యంలో అధికార వర్గాలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. నగర మూలమూలన పోలీసులు జల్లెడ పడుతున్నారు. అయోధ్య వైపు వచ్చే అన్ని దారులను మూసివేసి, అనుమతిలేని వారిని నిలువరిస్తున్నారు. జైషేమహ్మద్ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా బలగాలు మరింత అప్రమత్తమయ్యాయి. నగరంలో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రజల కదలికలపై 10 వేల సీసీటీవీ కెమెరాలతో నిఘా పెట్టడంతోపాటు ప్రారంభోత్సవ వేదిక వద్ద బహుభాషా నైపుణ్యం కలిగిన పలువురు పోలీసు సిబ్బందిని మఫ్టీలో మోహరించారు.





మిగతా 2 లో..


# హైదరాబాద్‌కు టెస్లా?

**-చైనా ఆటోమొబైల్ దిగ్గజం బీవైడీ కూడా!**
**-పెట్టుబడులపై ఈ రెండు సంస్థల ఆసక్తి**
**-వాటితో నిరంతర సంప్రదింపుల్లో ఉన్నాం**
**-యూకేలోని తెలంగాణవారికి హెల్ప్‌లైన్**
**-లండన్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్**
**-'మూసీ'పై అద్భుత డిజైన్లు రూపొందించండి**
**-దుబాయ్‌లో ప్లానర్లు, డిజైనర్లను కోరిన సీఎం**
**-70 సంస్థలతో అర్ధరాత్రి వరకు చర్చలు**

హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్):

విద్యుత్తు వాహనాల తయారీ రంగంలో దిగ్గజ సంస్థలు టెస్లా, బీవైడీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ప్లాంట్లు నెలకొల్పేందుకు వీటితో నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నామని పేర్కొన్నారు. ఈ సంస్థలు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. చర్చలు ఏ దశలో ఉన్నది? ఒప్పందం విలువ ఎంత? అనేది ఆయన వెల్లడించలేదు. తమ ప్రభుత్వం కొత్త ఇంధన విధానాన్ని తీసుకురానున్నట్లు మాత్రం వివరించారు. యూకే రాజధాని లండన్‌లోని భారత హై కమిషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు. ఫార్మా, వైద్య ఉపకరణాలు, ఐటీ, ఏరో స్పేస్, డేటా సైన్స్ తదితర రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. శస్త్రచికిత్సలకు సుదీర్ఘ సమయం

మిగతా 2 లో..



# బీఆర్‌ఎస్‌ను ఖతం చేసే కుట్ర

**మొన్న బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు..**
**మోదీకి, రేవంత్‌కు భయపడం..**
**మేం మరో 8 స్థానాలు గెలిచి ఉంటే హంగ్ ఏర్పడేది**
**'మల్కాజిగిరి' బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్**

హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్):

"బీఆర్‌ఎస్ పార్టీని ఖతం చేయాలని బీజేపీ, కాంగ్రెసలు కుట్ర పన్నుతున్నాయి. మొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఇదేమాట అన్నారు. ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆ సంస్థ అధినేత రాధాకృష్ణ రాసిన కొత్త పలుకు వ్యాసంలోనూ ఇదే చెప్పారు. తెలంగాణ గొంతుక అయిన మా పార్టీని

మిగతా 2 లో..




# 41.4 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మాదక ద్రవ్యాల పట్టివేత, జాంబియా మహిళ అరెస్టు



● 2లో

# బీఆర్‌ఎస్‌ను ముక్కలు చేస్తం



-ఆ పార్టీ ఎమ్మెల్యేలను 39 ముక్కలు చేస్తం
-గత ప్రభుత్వ అవినీతి సొమ్మును కక్కిస్తం
-100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తం
- త్వరలో గ్రామానికో వంద ఇందిరమ్మ ఇండ్లు
-ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

● 2లో

# రూ.500 కోసం ఆత్మహత్య చేసుకున్న దంపతులు




● 2లో

# హైదరాబాద్‌కు టెస్లా?

నిరీక్షించాల్సి వచ్చే యూకే తదితర దేశాలను దృష్టిలోపెట్టుకుని మెడికల్ టూరిజం అభివృద్ధిపై శ్రద్ధ చూపుతామన్నారు. కాగా, అమెరికాకు చెందిన టెస్లా భారత మార్కెట్‌లోకి వచ్చేందుకు రెండేళ్లుగా పలు ప్రయత్నాలు చేస్తోంది. ఇక గత ఏడాది జూలైలో హైదరాబాద్‌లో ప్లాంట్ స్థాపిస్తామన్న బీవైడీ (బిల్డ్ యువర్ డ్రీమ్) ప్రతిపాదనకు కేంద్రం అంగీకరించలేదు. మరోవైపు హై కమిషన్‌లో సమావేశానికి ముందు సీఎం రేవంత్ బ్రిటన్ పార్లమెంటేరియన్లు, వాణిజ్యవేత్తలు, భారత సంతతికి చెందిన వ్యక్తులతో భేటీ అయ్యారు. తెలంగాణ మూలాలున్న మహిళా కౌన్సిలర్ ఒకరు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను కీలక ప్రశ్న అడిగారు. తెలంగాణ నుంచి వచ్చి యూకేలో హింసకు గురైన వ్యక్తులకు, దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే వారి మృతదేహాన్ని స్వదేశం తరలించేందుకు బాధిత కుటుంబాలకు ఏమైనా సాయం చేసే ఉద్దేశం మీ ప్రభుత్వానికి ఉందా? అని అడిగారు. దీనిపై రేవంత్ స్పందిస్తూ ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు ఆదుకునేలా హెల్ప్ లైన్ లేదా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికులకు ఇలానే హెల్ప్‌లైన్ ఉన్న సంగతిని ప్రస్తావించారు. కాగా, తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కట్టుబడి ఉందని.. ఎన్నికల సమయంలోనే కాక, ప్రతి రోజూ ప్రజల నమ్మకాన్ని చూరగొనేలా పనిచేస్తామని రేవంత్ తెలిపారు.

మూసీ పునరుద్ధరణతో అద్భుత హైదరాబాద్

ప్రపంచంలోని చారిత్రాత్మక నగరాలన్నీ నీటి వనరుల చుట్టే అభివృద్ధి చెందాయని, నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చిపెట్టాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లండన్ నుంచి బయల్దేరిన సీఎం ఆదివారం దుబాయ్‌లోని వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టును సందర్శించారు. ఓ ఆకాశ హార్మ్యం పైకి వెళ్లి ఏరియల్ వ్యూ కనిపించేలా ఉన్న వాటర్ ఫ్రంట్ అందాలను తిలకించారు. ప్రపంచస్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లతో భేటీ అయ్యారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న మూసీ రివర్ ప్రాజెక్టుకు అపురూపమైన డిజైన్లు, నమూనాలు రూపొందించాలని వారిని కోరారు. 56కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్ ఫ్రంట్, గ్రీన్ అర్బన్ పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణ డిజైన్లు, అభివృద్ధి నమూనాలు, అవసరమైన పెట్టుబడులపై వివిధ సంస్థలతో చర్చలు జరిపారు. దాదాపు 70సంస్థలతో సంప్రదింపులు జరపగా.. అన్ని సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి, మూసీ ప్రాజెక్టుపై ఆసక్తి ప్రదర్శించాయి. హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్‌ను నిర్మించేందుకు దేశ విదేశాల్లోని వివిధ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రతినిధి బృందం అధ్యయనం చేస్తోంది. ఇప్పటికే లండన్‌లోని థేమ్స్ రివర్ ఫ్రంట్‌ను సందర్శించగా, తాజాగా దుబాయ్ వాటర్ ఫ్రంట్‌ను సందర్శించింది.

ఏడు రోజులు బిజీబిజీ..

సీఎం రేవంత్ ఏడు రోజుల విదేశీ పర్యటనలో బిజీబిజీగా గడిపారు. ఈ నెల 15న స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమైన 54వ ప్రపంచ ఆర్థిక సదస్సుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి హాజరయ్యారు. పలు కంపెనీలతో చర్చించి, వారిని ఒప్పించి రాష్ట్రానికి దాదాపు రూ.40వేల కోట్లకుపైగా పెట్టుబడులను రాబట్టారు. ఇతర దేశాల నుంచి వచ్చిన పలువురు ప్రముఖులతో పలు అంశాలపై చర్చించారు. ఈ నెల 18న లండన్ వెళ్లారు. పలు ప్రముఖ కంపెనీల వ్యవస్థాపకులు, కొందరు సీఈవోలతో భేటీ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణమై ఆదివారం దుబాయ్‌కు చేరుకున్న సీఎం.. మూసీ అభివృద్ధిపై చర్చించారు. విదేశీ పర్యటనలో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ అ?థారిటీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్‌రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రపాలి పాల్గొన్నారు. సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం దుబాయ్‌లో ఆదివారం అర్ధరాత్రి వరకు చర్చలు కొనసాగించింది. సోమవారం ఉదయం సీఎం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

# బీఆర్ఎస్‌ను ఖతం చేసే కుట్ర

ఖతం చేయడం ఎవరి వల్లా కాదు" అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో పార్టీ ముఖ్య నేతలు హరీశ్‌రావు, కె.కేశవరావు, పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, ఆ పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇటీవల ప్రధాని మోదీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క కలిసినపుడు.. బీఆర్ఎసను ఫినిష్ చేసేందుకు పూర్తిగా సహకరిస్తానని ఆయన అన్నట్లు.. రాధాకృష్ణ చెప్పారన్నారు. ఇదే నిజమైతే.. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని రుజువు అవుతోందని పేర్కొన్నారు. మోదీ-అదానీ ఒక్కటే అని ఢిల్లీలో విమర్శించే కాంగ్రెస్.. దావోస్‌లో అదే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకున్నదని, తమ ప్రభుత్వ హయాంలో అదానీకి అవకాశమే ఇవ్వలేదని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా.. బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ కాదనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు, పార్టీ కార్యకర్తలు గుర్తించాలన్నారు. ఉద్యమ సమయం నుంచి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్న తమ పార్టీని ఇక్కడి ప్రజలకు దూరం చేయలేరని, ప్రధాని మోదీకి, సీఎం రేవంత్‌రెడ్డికి తమ పార్టీ భయపడేది కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓట్లతో 14 సీట్లు కోల్పోయామని, బీఆర్ఎస్ మరో ఏడెనిమిది స్థానాలు అదనంగా గెలిచి ఉంటే.. తెలంగాణలో హంగ్ సర్కార్ ఏర్పడేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ కన్నా.. కాంగ్రెస్ కేవలం నాలుగు లక్షల ఓట్లు ఎక్కువ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ప్రజలు ఇప్పుడిప్పుడే వాస్తవాలు తెలుసుకుంటున్నారని చెప్పారు.

హామీల అమలుకు ఒత్తిడి తేవాలి

200 యూనిట్లలోపు వచ్చిన విద్యుత్ బిల్లులను జనవరి నుంచి కట్టొద్దని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గత నవంబరు నుంచే అన్నారని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం తాను వారి మాటలనే గుర్తు చేస్తున్నానని పేర్కొన్నారు. తాను కరెంటు బిల్లులు కట్టొద్దంటే విధ్వంసకర మనస్తత్వం అని అంటున్నారని మండి పడ్డారు. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్తత్వమా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక నుంచి కరెంటు బిల్లులను కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి పంపుదామని, ఇందుకోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు. నిరుద్యోగ భృతిపై తప్పించుకున్నట్లే.. పాలమూరు- రంగారెడ్డి జాతీయ హోదాపై కాంగ్రెస్ మాట మార్చిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా.. ఇప్పటి నుంచే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ సర్కారు తీరును ఎండగట్టేందుకు సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టాన్ని వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రగతి భవన్‌లో విలాసవంతమైన సౌకర్యాలున్నాయంటూ దుష్ప్రచారం చేశారని, ఇప్పుడు డిప్యూటీ సెం భట్టి అందులోనే ఉంటున్నారని, అక్కడ విలాసాలే ఉంటే.. ఆయన టాం టాం వేసేవారు కదా అని అన్నారు.

మూడు నెలలకోసారి కమిటీల సమావేశం

బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై కాంగ్రెస్ వాళ్లు తప్పుడు కేసులు పెడుతున్నారని, పార్టీ లీగల్‌సెల్ అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ కమిటీలు పూర్తిగా వేయకపోవడం వల్ల నష్టం జరిగిందని, గతంలో జరిగిన పొరపాట్లు ఇక ముందు ఉండవని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశం నిర్వహించకుందామని తెలిపారు.

బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు: హరీశ్

"కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మార్చి నెల 17తో వంద రోజులు పూర్తవుతుంది. అప్పటికి పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ లోపే కాంగ్రెస్ వాళ్లు చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి" అని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ బూచిని చూపించి.. ప్రజలికిచ్చిన హామీలను వాయిదా వేసే ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కర్ణాకలో ఉన్న పరిస్థితే తెలంగాణలోనూ ఉంటుందని, వారిచ్చిన 420 హామీల్లో పావలా వంతు కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయని, ఆ రెండు పార్టీల డ్రామాలు ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అధికారంలో లేదని కార్యకర్తలు కుంగిపోవద్దని, భవిష్యత్తులో అధికారం బీఆర్ఎస్సేనని చెప్పారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో బీఆర్ఎసను గెలిపించి మన సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల లోతులో బొందపెడతానని రేవంత్ వ్యాఖ్యానించడం సరికాదని, ఆయనే కాదు.. వాళ్ల అయ్య నుంచి కూడా కాదన్నారు. తమ పార్టీని బొంద పెట్టే మొనగాడు ఈ భూమ్మీద పుట్టలేదని పేర్కొన్నారు. మొన్న బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు..

# బీఆర్ఎస్‌ను ముక్కలు చేస్తం

**యాదాద్రి భువనగిరి, జనవరి 21 (అక్షరం న్యూస్)**
: ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేటీఆర్ అవాకులు, చవాకులు పేలుతున్నారని, ఆ పార్టీని 14 ముక్కలు చేస్తామని ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాము తలచుకుంటే 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను 39 ముక్కలు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి సొమ్మును కక్కించి తీరుతామని తేల్చి చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అన్నట్టుగా బీఆర్ఎస్‌ను బరాబర్ బొందపెడతామని పేర్కొన్నారు. తాము తిట్టాలనుకుంటే కేటీఆర్ కంటే ఎక్కువే తిడతామని చెప్పారు. ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను అమలు చేసినందుకు కేటీఆర్ ఒక్కసారైనా హర్షం వ్యక్తం చేశారా? అని ప్రశ్నించారు. తామిచ్చిన ఆరు హామీలను వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. గ్రామ సభల ద్వారా గ్రామానికి 100 ఇండ్లు ఎంపికచేసి నిర్మించి ఇస్తామని తెలిపారు. రాయగిరి రైతుల విజ్ఞప్తి మేరకు ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మారుస్తామని, నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని మంత్రి తెలిపారు.

ఆరు లక్షల కోట్ల అప్పు

యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రూ.10వేల కోట్ల అక్రమాలు జరిగాయని, దీనిపై విజిలెన్స్ విచారణ జరుగుతున్నదని వెంకట్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం గొర్లు, బర్లు, బతుకమ్మ చీరల పంపిణీ తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి సొమ్ముతో 20 ఏండ్లపాటు సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని వివరించారు. యాదగిరిగుట్ట పైకి ఆటోలను అనుమతించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం రూ. ఆరు లక్షల కోట్ల అప్పు చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బడాబాబులకు రైతుబంధు అమలు చేసి, కౌలు రైతులను మరిచిపోయిందని విమర్శించారు.

ప్రజలకు అందుబాటులో ప్రజాప్రతినిధులు

తమ ప్రభుత్వం వచ్చి 40 రోజులే అయిందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని వెంకట్‌రెడ్డి చెప్పారు. రోజూ 30-35లక్షల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని తెలిపారు. మిగిలిన నాలుగు గ్యారెంటీలను దశలవారీగా అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో రూ. 100 కోట్లతో మాడల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని పేర్కొన్నారు. భువనగిరి ఖిలా రోప్‌వే నిర్మాణం త్వరలోనే మొదలవుతుందని తెలిపారు. కొలనుపాకను పర్యాటక ప్రాంతంగా మారుస్తామని చెప్పారు

# మహిళలను వేధించే నిందితులపై ఆరు నెలలు ప్రత్యేక నిఘా

## రాచకొండ సీపీ సుధీర్ బాబు

చౌటుప్పల్, జనవరి 21 : మహిళలను లైంగిక వేధింపులకు, ఈవ్ టీజింగ్ వంటి వేధింపులకు గురి చేసిన కేసులలో నిందితులు, సదరు మహిళా బాధితులను, ఇతర మహిళలను ఎటువంటి వేధింపులకు, భయ భ్రాంతులకు గురిచేయకుండా ఉండేందుకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలలో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదివారం రాచకొండ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ మహిళలను లైంగిక వేధింపులకు గురి చేసిన నిందితుల నుండి బాధితులకు తదుపరి కక్ష పూరిత వేధింపులు, దాడులు వంటివి చేయకుండా ఉండేందుకు వారి ప్రవర్తన కార్యకలాపాల మీద మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ద్వారా ఆరు నెలల పాటు ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. ఈ రిజిస్టర్ ద్వారా గతంలో లైంగిక నేరాలకు పాల్పడిన నేరస్తులు మళ్ళీ అలాంటి నేరాలకు, ఇతర నేరాలకు పాల్పడకుండా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు.

సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి లేదా సెక్టార్ ఎస్ఐ ల ఆధ్వర్యంలో ఈ రిజిస్టర్ రహస్యంగా నిర్వహించ బడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా, అవసరమైన పక్షంలో వ్యక్తిగతంగా వారికి అవసరమైన భద్రతాపరమైన తోడ్పాటు అందిస్తారని పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో మహిళలు, చిన్నారుల భద్రత కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, షీ టీమ్స్ ద్వారా డెకాయ్ ఆపరేషన్లు, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వుమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, ఏసిపి వెంకటేశం ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 41.4 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

శంషాబాద్ రూరల్, జనవరి 21: శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం పెద్ద మొత్తంలో హెరాయిన్ డ్రగ్ పట్టుబడింది. సూట్‌కేసు అడుగుభాగంలో దాచి అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్న రూ.41 కోట్ల విలువైన డ్రగ్స్‌ను అధికారులు సీజ్ చేశారు. నిందితురాలిని జాంబియాకు చెందిన లుసాకాగా గుర్తించారు. కస్టమ్స్ అధికారుల వివరాల ప్రకారం.. జింబాబ్వే నుంచి సింగపూర్ మీదుగా హైదరాబాద్ (శంషాబాద్) ఎయిర్‌పోర్టుకు వచ్చిన దక్షిణ ఆఫ్రికాలోని జాంబియాకు చెందిన మహిళపై అనుమానంతో ఆమెతోపాటు లగేజీని అధికారులు తనిఖీ చేశారు.

సూట్‌కేసులోని డాక్యుమెంట్ ఫోల్డర్‌లో దాచి తీసుకొస్తున్న 5.92 కిలోల హెరాయిన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ దాదాపు రూ.41.4 కోట్ల ఉంటుందని అంచనా. తన హ్యాండ్ బ్యాగులో దాచుకొని డ్రగ్స్ తీసుకొస్తున్న సౌతాఫ్రికాకు చెందిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. కేసు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.500 కోసం ఆత్మహత్య చేసుకున్న దంపతులు

అమరావతి : సంసారంలో చిన్నపాటి మనస్పర్థలు రావడం సహజం. కాని దానిని జీర్ణించుకోలేని భార్య, భర్తల్లో ఎవరో ఒకరు అఘాత్యానికి పాల్పడి కుటుంబ సభ్యులను దూరం చేసుకుంటున్నారు. ఏపీలోని కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలో కేవలం రూ.500 రూపాయల కోసం భార్యాభర్తలు గొడవపడి ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది.

స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు గుడివాడలోని వాసవీ నగర్‌లో నివాసముంటున్న కొలుసు రాంబాబు(45), కనకదుర్గ(40) దంపతులు. శనివారం మధ్యాహ్నం రూ.500 కోసం ఇద్దరూ గొడవ పడ్డారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన భార్య కనకదుర్గ ముందుగా ఇంట్లో ఉరివేసుకుని చనిపోగా, విషయం తెలుసుకున్న భర్త రాంబాబు మరో గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు.

## అయోధ్య రాముడి అవతరణ నేడే

యూపీ యాంటీ టెర్రరిస్టు స్వాడ్(ఏటీఎస్) పోలీసులు శనివారం అయోధ్య నగరంలోని హనుమాన్‌గర్హి ఏరియా తదితర ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేపట్టారు. సరయూ నదీ తీరాన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని రంగంలోకి దింపినట్టు అధికారులు వెల్లడించారు. మరోవైపు వీవీఐపీల రాక సందర్భంగా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. మెరుగైన భద్రత కోసం ఏఐ సాంకేతికతను కూడా వినియోగించుకొంటున్నట్టు లా అండ్ ఆర్డర్ డీజీ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. అటు.. తగినంత మంది అత్యవసర వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. స్థానిక దవాఖానల్లో సరిపడా బెడ్లు ఏర్పాటు చేశారు.

10 లక్షల దీపాల కాంతులు

సోమవారం సాయంత్రం అయోధ్య దీపాల కాంతులతో ధగధగాయమానంగా వెలిగిపోనున్నది. మొత్తం 10 లక్షల దీపాలు వెలిగించనున్నారు. రామమందిరం సహా నగరంలో ఉన్న రామ్ కీ పైడీ, కనక్ భవన్, గుప్తార్ ఘాట్, సరయు ఘాట్, లతామంగేష్కర్ చౌక్, మణిరాం దాస్ ఛవని తదితర ప్రాంతాలు, దాదాపు వెయ్యి ఆలయాలు ఈ దీపాల కాంతులతో వెలిగిపోనున్నాయి. ఈ దీపోత్సవాన్ని ఉత్తరప్రదేశ్ సర్కారు నిర్వహిస్తున్నది. ఇక, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ముగిశాక, మంగళవారం నుంచి బాలరాముడు సాధారణ భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు.

**నేడు జరిగేది బాలరాముడి ప్రతిష్ఠ!**

**భూతలం వరకే ఆలయ నిర్మాణం పూర్తిఆలయ ట్రస్టు చైర్మన్ నృపేన్ మిశ్రా**



రామాలయ నిర్మాణం పూర్తికాకముందే ప్రాణ ప్రతిష్ఠ చేయడాన్ని, గర్భగుడిలోకి ప్రధాని మోదీని అనుమతించి.. తమకు మాత్రం వెలుపల ఆసనాలు ఏర్పాటు చేయడాన్ని నలుగురు శంకరాచార్యులు వ్యతిరేకించడంపై శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు చైర్మన్ నృపేన్ మిశ్రా స్పందించారు. వారు సనాతన ధర్మాచరణ పర్యవేక్షకులని పేర్కొన్నారు. 'వారు ధర్మగురువులు. నేను సామాన్యుడిని.. అయితే జాతికి నేనో విషయం చెప్పదలిచాను. ఆలయం గ్రౌండ్ ఫ్లోర్ భూతలంలో బాలరాముడిని ప్రతిష్ఠ చేస్తున్నామని ప్రకటించాం. ఇందులో గర్భ గుడి, ఐదు మండపాలుంటాయి. దీనివరకు నిర్మాణ పూర్తయింది. మొదటి అంతస్థు ఇంకా పూర్తి కావలసి ఉంది. అందులో రామ్‌దర్బార్ ఉంటుంది. రాజారాముడు సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న, ఆంజనేయ సమేతంగా దర్శనమిస్తాడు. రెండో అంతస్థులో ధ్యానం, ధార్మిక కార్యక్రమాలు ఉంటాయి' అని వివరించారు. మొత్తం ఆలయం ఈ ఏడాది చివరికల్లా పూర్తవుతుందని చెప్పారు. ఇదిలా ఉండగా, రామమందిర ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరు కాబోమన్న నలుగురు శంకరాచార్యలను, ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆధ్యాత్మికవేత్త జగద్గురు స్వామి రామభద్రాచార్య మహరాజ్ "వినాశకాలే విపరీత బుద్ధి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అహం వీడి వేడుకలకు హాజరు కావాలని హితవు పలికారు.

# కొమురవెల్లి మల్లన్న భక్తులకు గుడ్‌న్యూస్..

## కొత్తగా స్టేషన్ ఏర్పాటు చేయనున్న రైల్వేశాఖ..!

కొమురవెల్లి మల్లన్న భక్తుల కల నెరవేరబోతోంది. మనోహరాబాద్-కొత్తపల్లి మార్గంలో మార్గంలో కొత్తగా కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ నిర్మించనున్నది. దీంతో రైలు ఆగేందుకు మార్గం సుగమమైంది. భక్తుల విజ్ఞప్తి మేరకు సాధ్యాసాధ్యాలపై చర్చించిన రైల్వేశాఖ.. కొమురవెల్లి మల్లన్న జాతర సందర్భంగా.. రైల్వేహాల్ట్ స్టేషన్ నిర్మాణానికి అంగీకారం తెలిపింది. లకుడారం, దుద్దెడ స్టేషన్ల మధ్య కొమురవెల్లిలో కొత్త హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రైల్వే అధికారుల నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

జాతర ప్రారంభానికి ముందుగా కొమురవెల్లి మల్లన్న భక్తులకు మోదీ ప్రభుత్వం అందించిన కానుక, ఈ రైల్వేస్టేషన్ అన్నారు. మల్లన్న భక్తులకు రైల్వేమార్గం త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని.. రైల్వేస్టేషన్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా భక్తుల తరఫున ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో మొదలై.. ఉగాది వరకు మల్లన్న జాతర వైభవంగా సాగుతుంది. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారు.


# క్యాతనపల్లి చైర్మన్,వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం నెగ్గుతుందా?

## ఫిబ్రవరి -6న అవిశ్వాస తీర్మానం రెడీ

## న్యాయమా -రాజకీయమా ఎవరోమరి

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి21,(అక్షరం న్యూస్):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జంగం కల,వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డిపై కౌన్సిలర్లు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఆ క్రమంలో చూస్తే..క్యాతనపల్లి మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు వాళ్ల యొక్క సొంత పార్టీకి చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం కోసం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన సంగతి తెలిసిందే.ఆ తరుణంలో మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల,నస్పూర్,బెల్లంపల్లి ఏరియాలలోని సంబంధిత మున్సిపాలిటీలలో కూడా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆ బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానం పెట్టారు.దాంతో ఆ మున్సిపాలిటీలలో అవిశ్వాస తీర్మానం విజయ డంకా మోగింది.దాంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను చైర్మెన్ లు గా ఆ పార్టీకి చెందిన అగ్ర నాయకులు ప్రకటించారు.ఆ నేపథ్యంలోనే క్యాతనపల్లి మున్సిపాలిటీలో కూడా అవిశ్వాస తీర్మానంను పట్టణ కౌన్సిలర్లు ప్రవేశపెట్టారు.ఆ విషయమై కౌన్సిలర్లు హైదరాబాదులోని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వద్దకు వెళ్లిన చర్చలు కొనసాగించిన కూడా ఆ పార్టీ కౌన్సిలర్లు చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం చేయాలని అక్కడి నుంచి వెంటనే వచ్చి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఆ తరుణంలో ఫిబ్రవరి 6న క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం ఉంటుందని కలెక్టర్ ప్రకటించారు.ముఖ్యంగా చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల కాలపరిమితి మరో ఏడాది మాత్రమే కాలం ఉండగా ఒకే పార్టీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టడం ఏంటని త్వరలోనే పెద్దపల్లి పార్లమెంట్ ఎలక్షన్ లు ఉంటాయని తద్వారా మరికొంత సమయం కూడా అయిపోతుందని మిగిలిన టైంలో ఏం చేస్తారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా ఉన్న బాల్క సుమన్ ఆయన అధికార సమయంలో ఆయన పర్మిషన్ లేకుండా ఎటువంటి పనులు జరిగేవి కావని చెప్పడంలో అసలు సందేహం లేదు.కాగా ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే మాటలను సైతం పక్కన పెట్టి ధనార్జనే ధ్యేయంగా కౌన్సిలర్లు ఏకమై అవిశ్వాసం కోసం పకడ్బందీ ప్లాన్ ప్రకారం అవిశ్వాస తీర్మానం పెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దాంతో పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి నోట అవిశ్వాస తీర్మానంపై ప్రచారం సాగుతుంది.అలాగే 6న జరగబోయే అవిశ్వాస తీర్మానం అసలు నెగ్గుతుందా అనే ప్రశ్న కూడా వినిపిస్తుంది.దీనిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మహిళా చైర్మన్ తో



పాటు వైస్ చైర్మన్ కు అధికార సమయంలో అప్పజెప్పిన ఆ పదవులను వాళ్లకే దక్కేలా చేస్తాడా లేదా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.అంతేకాకుండా బాల్క సుమన్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు న్యాయం చేయని పక్షంలో న్యాయపరంగా కాని చట్టపరంగా కూడా ఎదుర్కోవడానికి కూడా చైర్మన్ వైస్ చైర్మన్ లు తగిన విధంగా రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తుంది.ఏది ఏమైనా కూడా ఆ మున్సిపల్ పరిధిలోని అనేక వార్డులలో అభివృద్ధి చేయడానికి కౌన్సిలర్లను గెలిపిస్తే ఆ పార్టీ అధికార సమయంలో అభివృద్ధి జాడలేదు కానీ కౌన్సిలర్లను కొనుగోలు చేసి లక్షలు కౌన్సిలర్లకు ఇవ్వడంతో పాటు తక్కువ సమయంలోనే కోట్లు సంపాదించుకోవడానికి చైర్మన్ వైస్ చైర్మన్ ల కోసం అసలు ప్రతిపక్షం లేకుండా సొంత పార్టీలోనే అవిశ్వాస తీర్మానం పెట్టడంపై పట్టణ మున్సిపాలిటీలోని ప్రజలు ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు సింగరేణి కార్మికులు యువకులు తమదైన శైలిలో ముమ్మరంగా చర్చించుకోవడం కనిపిస్తుంది.తద్వారా రాబోయే కాలంలో ఆ పార్టీ కౌన్సిలర్లు మళ్ళీ ఎన్నికలలో పోటీ చేస్తారా? అసలు గేలుస్తారా?అనే అనుమానాలు కూడా జోరుగానే వినిపిస్తున్నాయి.

# స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి21/ అక్షరం న్యూస్ :/**

ఖమ్మం నగరంలోని స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రిని సాదరంగా ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ప్రత్యేక పూజల్లో మంత్రి పొంగులేటి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి చేరికలు





**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ పరిధిలోని 47వ డివిజన్ నుండి కాంగ్రెస్ నాయకులు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో బిఅర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 100మంది వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాడు.అనంతరం వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అందరు కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించుకొని రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రి గా చేసుకోవాలి అని పార్టీ శ్రేణులను కోరాడు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు జెరిపోతుల వెంకటేష్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, సల్లూరి నాగేశ్వర్రావు ఎస్ సి సెల్ అధ్యక్షులు, భూషపాక శ్రీను ఎస్ సి సెల్ ఉపాధక్షులు, శోభనబోయిన బిక్షపతి విద్యార్థి విభాగం అధ్యక్షులు, సిలువేరు కిరణ్ ప్రసాద్ బూత్ కో కన్వీనర్, సాజిద్ మైనారిటీ అధ్యక్షులు, దార్ల రాజకుమార్ కార్మిక విభాగం అధ్యక్షులు,ఒగ్గుల భద్రయ్య బాలాజినగర్ కమిటీ అధ్యక్షులు, మాతంగి స్వామి తెలంగాణ ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్, కక్కిరాజ్ బూత్ కో కన్వీనర్, కర్రే రమేష్ శాంతి నగర్ కమిటీ మాజీ అధ్యక్షులు, ఎర్ర శ్రీను బూత్ కో కన్వీనర్,పూల నర్సమ్మ శాంతి నగర్ మహిళ అధ్యక్షురాలు, పాక జయ బి అర్ ఎస్ నాయకురాలు, ఈసంపల్లి బుచ్చమ్మ, ఆరూరి రాజేశ్వరి, పోచమ్మ గుడి కాలనీ జానపట్ల యాదగిరి, బండారి నర్సింగరావు, బాధవత్ రాము, బండారి రాజేందర్, బొబ్బిలి నాగరాజ్, బంచోడు వెంకటేష్, జవాజి రాజేందర్, జవాజీ శ్రీను, ఇంపిరియల్ కాలనీ మద్దెల ఎల్లయ్య, బందెల రాజన్న, ఆకుతోట శ్రీనివాస్ నీలికంటి బాగాత్, తమ్మడి సత్యం, వీరేశం, సిరిపత్రి నరేష్, మునిగాలా ప్రసాద్, బాలాజినగర్ శ్రీనివాస్ సెక్రటరీ, మల్లారెడ్డి,బాపూజీ నగర్ ఏరియా గాజుల లక్ష్మణ్, తండా అశోక్, నాతరీ రాజన్న, కానూరు ఈశ్వర్, సుధాకర్ మయూరి టెంట్ హౌస్, కేతావత్ రాజు, సాధినేని సంతోష్, బాపూజీనగర్ మెయిన్ రోడ్ ఏరియా డి అర్ రవికుమార్, సి. హెచ్ కృష్ణమోహన్, మొహమ్మద్ అక్బర్, మొహమ్మద్ షరీఫ్ఉద్దీన్, డాక్టర్ ప్రదీపకుమార్, నాద్దునూరి హరి, గుర్రపు యాదగిరి, ఏడునూరి రవికిరణ్, భూషపాక సత్యం, ములుకుంట్ల రఘు, వెలుపుల విజయ్ కుమార్ చేరారు. ఈ కార్యక్రమం లో పాల్గొనవారు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, సుంచు అశోక్, మొహమ్మద్ అంకుస్,డి విజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, తమ్మడి మానస మధు, సిలువేరు విజయభాస్కర్ కాజిపేట అరుంధతి మాదిగ సంఘం అధ్యక్షులు, గారిగే శివకుమార్, ఇప్ప శ్రీకాంత్, కొమురవెల్లి రమేష్, పాపడాలా రాజయ్య. తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ లెనిన్ ఆశయాల 100 సంవత్సరాల సాధన కోసం వర్ధంతి ఘనంగా నివాళి



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి21/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో పట్టణంలో ఆదివారం కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా అయిజ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన రాజ్యసమితి మరియు కార్మిక ప్రజాసంఘాల తరపున వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత దేశంలో రైతులు కార్మికులు బహుజన వర్గాలు,ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా భారతదేశంలో అగ్రవర్ణ పెట్టుబడిదారులు భూస్వామ్య వర్గాలు రైతులను కార్మికులను మహిళలను అణచివేస్తూ నిరంతరం దోపిడీకి పాల్పడుతున్నాయి. కనుక ఈరోజు వారిని ఓడించాలంటే రైతులు కార్మికులు బహుజన వర్గాలు మహిళలు పెద్ద ఎత్తున ఐక్యం కావలసి ఉన్నది. ముఖ్యంగా భారత ఆధిపత్య పాలకవర్గాలైన బిజెపి, కాంగ్రెస్ కొన్ని ప్రాంతీయ పార్టీలు ప్రజల ఆశయాలను వారి కోరికలను నిరాకరిస్తూ ప్రజాస్వామికంగా పాలన కొనసాగిస్తున్నాయి దీనిని మనం అడ్డుకోకపోతే ఇంకా 100 సంవత్సరాల పాటు మెజార్టీ ప్రజలను మోసం చేస్తారు బానిసలుగా మారుస్తారు కనుక దీనిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు,రైతులు,కార్మిక, మహిళా,అందరూ నాయకులు గుర్తించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బహుజన రాజ్యసమితి నాయకులు కే. వినోద్ కుమార్,పౌర హక్కుల సంఘం నాయకుడు విజయభాస్కర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆంజనేయులు,ప్రజాస్వామిక తెలంగాణ పోరాట నాయకుడు చిట్టెం కిష్టన్న, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంజన్న, మిట్టదొడ్డి నరసింహులు, అశ్వ మారెప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపి వాలీబాల్ క్రీడాకారుడు రవి రోడ్డు ప్రమాదంలో మృతి



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్, జనవరి21,(అక్షరం న్యూస్):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల మల్లికార్జున్ నగర్ కు చెందిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు బోయిని రవి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఆ క్రమంలో చూస్తే..రవి అతని భార్య లతతో కలిసి కమలాపూర్ నుంచి మోటార్ సైకిల్ పై వరంగల్ వెళుతుండగా అంబాల గ్రామం వద్ద అతివేగంగా వచ్చిన కారు వచ్చి ఆ రవి నడుపుతున్న మోటార్ సైకిల్ ను ఢీ కొట్టినట్లు తెలిసింది.ఆ ప్రమాదంలో రవి యొక్క శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందాడు.అతని భార్యకు కూడా తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నీమ్స్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలుస్తుంది.ఆ మృతునికి ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు.కాగా మరిన్ని పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఆ సమాచారం అందడంతో స్నేహితులు,బంధువుల మధ్య కన్నీటి రోదనలు,దుఃఖం అందరిలో కనిపించాయి.

# అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 21 / అక్షరం న్యూస్ :/**

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని అని తెలిపారు.పునప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం వుండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్ డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. పెద్దతాండ ఏదులాపురం గుదిమల్ల చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న ఇంక ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇర్రిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గొర్రెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు కాంపౌండ్ వాల్ టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్ డి. మధుసూదన్ నాయక్ ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# న్యూ బిసిఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక...

## అధ్యక్షులు .డి.రవి కుమార్, ప్రధాన కార్యదర్శి భూక్యా సాయి కౌశిక్, కోశాధికారిగా పి. జీవన్ శివ కుమార్ .





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 21 /అక్షరం న్యూస్ :**

న్యూ బిసిఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో బి ఎస్ ఆర్ గార్డెన్ లో ఆదివారం సమావేశం జరిగింది. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా కె వి ఎస్ శర్మ, అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ అభివృద్ధి కొరకు పలు అంశాలను చర్చించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించారు.న్యూ బిసిఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ . గౌరవ అధ్యక్షులుగా కె వి ఎస్ శర్మ,, గౌరవ సలహాదారుగా కటారి కృష్ణ, పందులపల్లి వెంకటేశ్వర్లు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, అధ్యక్షులు డి రవికుమార్, ప్రధాన కార్యదర్శి భూక్యా సాయి కౌశిక్, కోశాధికారిగా పి. జీవన్ శివ కుమార్ లను ఎన్నుకున్నారు. ఎన్నిక కాబడిన కమిటీ ప్రెస్ క్లబ్ పూర్తి కమిటీని నియమించారు. ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజేష్, ఉపాధ్యక్షులుగా ఏ సుధీర్, యాకుబ్ మియా, హనుమంతు, సహాయ కార్యదర్శిగా బి సందీప్, కే నవీన్, సహాయక కోశాధికారి ఎం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ఓ సురేష్.కార్యవర్గ సభ్యులు: ఆర్ నాగేశ్వరరావు, కే రాము, బి రంగా, డి సతీష్ బాబు, శేఖర్ రెడ్డి, సాయి బాబు, రాజేంద్రప్రసాద్, సాంబశివ,

# ఆరోగ్య ప్రచారంలో " అక్షరం " దినపత్రిక సేవలు వెలకట్టలేనివి

**అక్షరం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కొత్తగూడెం ప్రముఖ వైద్యులు**









**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.21/అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలన వార్తలు ప్రచురిస్తూ ఇటు ప్రభుత్వానికి అటు సామాన్య ప్రజానీకానికి వారధిగా ఉన్న తెలుగు ప్రజల అక్షరం ప్రముఖ దినపత్రిక "అక్షరం "తెలుగు దిన పత్రిక సేవలు వెలకట్టలేనివని కొత్తగూడెం కు చెందిన ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న అమృత మల్టిస్పెషాలిటి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్. బాబూరావు ,ప్రవీణ్ మల్టిస్పెషాలిటి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,శ్రీరామ న్యూరో వైద్యులు డాక్టర్ పవన్ , ప్రముఖ టుడి ఇకో డాక్టర్ అరుణ్ మరియు బాలాజీ ల్యాబ్ అధినేత అశోక్ తదితర వైద్యులు అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కాలం నుంచి ఇప్పటి వరకు ఆరోగ్య ప్రచారంలో అక్షరం దినపత్రిక రోజు ఎదో ఒక ఆరోగ్య అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అలాగే అక్షరం దిన పత్రిక ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి మరియు అక్షరం దినపత్రికలో పనిచేస్తున్న అక్షరం దినపత్రిక జర్నలిస్ట్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక భద్రాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.డి.ఫహీం , చుంచుపల్లి పల్లి రిపోర్టర్ షకీల్ ,క్రైమ్ రిపోర్టర్ నజీర్ ,అక్షరం టివి రిపోర్టర్ చాంద్ పాషా ఆసుపత్రుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మణికంఠ ఆలయము అన్నదాన ట్రస్టు ఏర్పాటు

- **మణికంఠ అయ్యప్ప ఆలయానికి శాశ్వత ఆలయ గౌరవ అధ్యక్షులు గానీ ఆలయానికి ఫౌండర్ చైర్మన్ అంటూ ఎవరూ వుండరు.**
- **అయ్యప్ప గుడి వద్ద అందరూ సమానమే**
- **మణికంఠ అయ్యప్ప ఆలయ అధ్యక్షులు బోడిగే వెంకటేష్ గౌడ్**

**చొప్పదండి /కరీంనగర్, జనవరి 21 (అక్షరం న్యూస్ )**


కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయం ఆవరణలోఆదివారం రోజున ఆలయ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు బొడిగె వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఆలయంలో 9వ వార్షికోత్సవం యొక్క ఆదాయ, వ్యయాలపై దీంతో పాటు గుడి అభివృద్ధి పై సర్వ సభ్య సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప దేవాలయం నందు శాశ్వత గౌరవ అధ్యక్షులు గాని, ఆలయ ఫౌండర్ చైర్మన్లు అని ఎవరు ఉండరని అయ్యప్ప గుడి వద్ద అందరూ సమానమేనని, అలాంటి మెసేజ్ లు పెట్టి భక్తులను ఎవరు తప్పుద్రోవ పట్టించరాదని సూచించారు. అలయ అభివృద్ధి కి అందరూ సహకరించాలని ఆయన కోరారు. త్వరలోనే అన్నదాన ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులము నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించు దాతలు కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య,ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు బొడిగే వెంకన్న, ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, కార్యదర్శి వెల్మ విజెందర్ రెడ్డి, సభ్యులు మామిడాల నిరంజన్,



కటుకం మహేష్, కత్తి రమేష్, మెడి మల్లేశం, చెట్టిపెల్లి దామోదర్, మాచర్ల శ్రీనివాస్, యెన్నం శంకర్, బత్తిని ప్రశాంత్, గుర్రం సమర్ రెడ్డి, కొత్తూరి శంకర్, తాటిపెల్లి సతీష్, వడ్లకొండ శ్రీనివాస్, చల్ల అనూష్, వడ్లూరి సుధాకర్, పిట్టల సురేష్, చల్ల శివారెడ్డి, బుసారపు రవి, కొత్తపెల్లి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అడిషనల్ కలెక్టర్ పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం,/ దమ్మపేట,జనవరి 21,(అక్షరంన్యూస్):**

త్వరలో జరగనున్న పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలకు కోసం అలాగే నూతనంగా ఓటర్ల చేర్పుల కార్యక్రమంలో భాగంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి పర్సా రాంబాబు ఆదివారం మండలంలో పర్యటించారు. మండలంలోని గండుగులపల్లి, నాగుపల్లి ,మొండి వరే, తదితర గ్రామాలలో ఆయన పోలింగ్ బూతులను పరిశీలించి అనంతరం ఆయా గ్రామాల్లోని నూతన ఓటర్ల ఇంటికి తిరిగి నమూనా పత్రాలను పరిశీలించారు.స్పెషల్ సమ్మరి రివిజన్-2024 లో భాగంగా ఆదివారం జరిగిన స్పెషల్ క్యాంపెయిన్ డే ను శ్రీయుత ఎన్నికల అధికారిరాంబాబు అడిషనల్ కలెక్టర్అశ్వారావుపేట -118 నియోజకవర్గం పర్యవేక్షించారు. మండలం లోని గండుగులపల్లి పోలింగ్ కేంద్రం (పి ఎస్ నెం 82) మొండివర్రె పోలింగ్ కేంద్రం (పి ఎస్ నెం 83,84) మరియు నాగుపల్లి పోలింగ్ కేంద్రం (పి ఎస్ నెం. 84 మరియు 86) ను సందర్శించారు మరియు ఓటు నమోదు కొరకు ఫారం 6, సవరణలు కొరకు ఫారం 8 మరియు తొలగింపుల కొరకు ఫారం 7 లలో దరఖాస్తు చేసుకోవాలి అని గ్రామస్థులకు తెలియజేయడం జరిగింది.మరియు 22.01.2022 ఓటు నమోదుకు చివరి తేదీ అని అలాగే గ్రామ పరిధిలో గల పట్టబద్రులకు ఫారం 18 ద్వారా ఎమ్మెల్సీఎలక్షన్ కొరకు ఓటు నమోదు చేసుకుని అట్టి దరఖాస్తును తహశీల్దార్ దమ్మపేట వారి కార్యాలయంలో ఇవ్వాల్సి ఉంటుంది అని తెలిపారు. మరియు ఓటు నమోదుకు 06.02.2024 ఆఖరి తేదీ అని దరఖాస్తు చేసుకొనుటకు డిగ్రీ మెమో కలిగి 01.11.2020 నాటికి ఉత్తీర్ణులై పట్టభద్రులయిన వారు ఓటు పొందుటకు అర్హులు అని తెలిపారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్

**ఖమ్మం జిల్లా / సత్తుపల్లి, జనవరి 21,(అక్షరంన్యూస్):**

సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో కొంతకాలంగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పట్టణ సి.ఐ మోహన్ బాబు శనివారం అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం ఆదివారం రిమాండ్ కు పంపారు.నిందితుడి నుంచి 20 , 34 గ్రాముల బంగారం ముద్దలతో పాటు బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకున్నట్లుగా తెలిపారు. సత్తుపల్లి టౌన్ సి.ఐ మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం వేంసూరు మండలం, లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన ఇమ్మడి రాము ఇటీవల సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో వరస దొంగతనాలకు పాల్పడుతున్నాడని, 2023 ఫిబ్రవరిలో సత్తుపల్లి మండలంలోని కాకర్లపల్లికి చెందిన గార్లపాటి పుష్పవతి మెడలోని నాన్ తాడు లాక్కొని పరారయ్యాడని. అనంతరం 2023 జూలైలో సత్తుపల్లి పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో జంగాల కనక రత్నం మెడలోని రెండు పేటల నాన్ తాడు అపహరించాడన్నారు. అదే సంవత్సరం అక్టోబర్ లో పట్టణంలోని రమాకాంత్ ఆసుపత్రి రోడ్డులో బొమ్మిరెడ్డి విజయలక్ష్మి మెడలోని బంగారు చైన్ లాక్కుని పరారయ్యాడని. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపుతున్న నేపథ్యంలో శనివారం బస్టాండ్ రింగ్ సెంటర్ లో అనుమానాస్పదంగా కనిపించిన ఇమ్మిడి రామును అదుపులోకి తీసుకుని విచారించినట్లుగా ఇన్స్పెక్టర్ తెలిపారు. దీంతో చోరీకి సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లుగా పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్ కు తరలిస్తూ అతని నుంచి రూ.3.20 లక్షల విలువగల సొత్తు స్వాధీన పరుచుకున్నట్లుగా తెలిపారు.

## క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రాందాస్ నాయక్




**భద్రాద్రి కొత్తగూడెం,/ ఏన్కూరు,జనవరి 21,(అక్షరంన్యూస్):**

క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైరా ఎం.ఎల్.ఎ మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఏన్కూర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో జరుగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. విజేతలకు ఎం.ఎల్.ఎ రాందాస్ నాయక్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని, క్రీడా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ యొక్క బహుమతులు దాతలుచేసిన వాళ్ళు 1వ బహుమతి శేట్టపల్లి వెంకటేశ్వరరావు, 2వ బహుమతి చందమామ నరసింహారావు, 3వ బహుమతి కూరాకులరమేష్, 4వ బహుమతి కొప్పుల ప్రభావతి రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, భూక్య లాలు నాయక్, మహిళ నాయకురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, చందమామ నరసింహారావు, మాళోత్ నరసింహారావు, శోభన్ నాయక్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్

**ఖమ్మం, జనవరి 21,(అక్షరంన్యూస్):**

ప్రపంచ మానవాళి విముక్తికై కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్టు రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన "లెనినిజం %--% సమకాలీన ప్రపంచం" అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుదముట్టించి సమ సమాజాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆచరణలోకి ఆయన తీసుకువచ్చారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సంపద ప్రజలందరికీ సమానంగా అందాలని లెనిన్ ఆకాంక్షించారని అన్నారు. లెనిన్ భారత స్వాతంత్ర్యోద్యమాన్ని కూడా బలపరిచారని తెలిపారు. బ్రిటిష్ వలస పాలన అంతం కావాలని, అందుకోసం పోరాడుతున్న భారత ప్రజలకు లెనిన్ సంఘీభావం తెలిపారని అన్నారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల సౌకర్యాలు అందాలని, అది సోషలిస్టు వ్యవస్థలోనే సాధ్యమని లెనిన్ భావించారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం, జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్, ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు, డా?భారవి తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 21/ అక్షరం న్యూస్ :/**

రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం నుంచిబిఆర్ఎస్ కు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ మండల ఇంచార్జ్ కార్పొరేటర్ మలిదు జగన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ లోకి వలసలు పెరుగుతున్నాయి అనిబిఆర్ఎస్ లో ఉన్న చాలా మంది నాయకులు హస్తం వైపు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జోనబోయిన పాపయ్య మారం కరుణాకర్ రెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సిపిఎం సానుభూతిపరుడు మృతి

**ఖమ్మం జిల్లా / తిరుమలాయపాలెం, జనవరి 21,(అక్షరంన్యూస్):**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు నికార్సన కమ్యూనిస్టు పార్టీ యోధులు కీర్తిశేషులు రామన బోయిన వీరస్వామి ద్వితీయ కుమారుడు పిండిప్రోలు గ్రామ సిపిఎం సానుభూతిపరుడు రామనబోయిన రామస్వామి 60 సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందారు మృతునికి భార్య మంగమ్మ కుమారుడు నరేష్ కుమార్తె శైలజ ఉన్నారు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు సిపిఎంఎల్ ప్రజా పందా డివిజన్ నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు రామన బోయిన వెంకటేశ్వర్లు సిపిఎం మండల కమిటీ సభ్యులు పద్మనాబుల ప్రసాద్ పప్పుల ప్రసాద్ తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు రామనబోయిన రవి పిట్టల పాపారావు చామకూరి వీరన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చామకూరి శ్రీనివాస్ రావూరి యాకోబు రావు తదితరులు పాల్గొన్నారు

## ఏన్కూరు ట్రాంజెండర్ ను వివాహం చేసుకున్న ఆంధ్ర యువకుడు





**భద్రాద్రి కొత్తగూడెం,/ ఏన్కూరు,జనవరి 21,(అక్షరంన్యూస్):**

మండల కేంద్రమైన ఏనుకూరు చెందిన ట్రాంజెండర్ నక్షత్ర ను ఆంధ్ర యువకుడు వి వాహం చేసుకున్న సంఘటన ఆదివారం జరిగింది.వివరాలు ఇలాఉన్నాయి.ఏన్కూ రు గ్రామంలో గత 15 సంవత్సరాలుగా నివాసముంటున్న ట్రాంజెండర్ నక్షత్రాకు ఇ టీ వలే ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండాకు చెం దిన అజ్మీర చందు ఇంస్టాగ్రామ్ లో పరిచయం అయ్యాడు.వీరిద్దరూ గత కొంతకాలం గా స్నేహితులుగా ఉంటున్నారు.ఆ స్నేహం కాస్త వివాహం దాకా వచ్చింది. ఈ విష యాన్ని చందు తన తల్లిదండ్రులకు తెలియజేశాడు.వారు వివాహానికి ఒప్పుకోకపో వడంతో చందు ఇంటి దగ్గర నుంచి ఏనుకూరు వచ్చి ట్రాంజెండర్ గురువైన లాలస మ్మను కలిశాడు.దీంతో ఆమె వారిద్దరిని వివాహం చేయడానికి ముందుకు వచ్చా రు. వారిద్దరికీ ఏన్కూరు మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానంలో హిందూ సాంప్రదాయం ప్రకారం మేళతాళాల మధ్య ఏను కూరు గ్రామస్తులు, ట్రాంజెండర్లు కలిసి వారి వివాహాన్ని వైభవంగా నిర్వహించారు. ట్రాంజెండర్ను ఒక యువకుడు వివాహం చేసుకోవడంతో ఆలయానికి వచ్చిన భ క్తులంతా వారి వివాహాన్ని ఆశ్చర్యంగా తిలకించారు. ట్రాంజెండర్ గురువులైన ఈ శ్వరమ్మ మాలతమ్మ తో పాటు పలువురు ట్రాంజెండర్లు పాల్గొన్నారు.

## అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు

**ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాదరావు హెచ్చరిక.**



**భద్రాద్రి కొత్తగూడెం,/ జూలూరుపాడు,జనవరి 21,(అక్షరంన్యూస్):**

అడవి ప్రాంతంలో జంతువులను వేటాడటం నేరమని అందుకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ అధికారి గొర్రె ముచ్చు ప్రసాదరావు వేటగాళ్లను హెచ్చరించారు. ఆదివారం రేంజ్ పరిధిలోని కేసుపల్లి సెక్షన్ అటవీ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్ ఫారెస్ట్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. అటవీ ప్రాంతంలో గొత్తి కోయలు నివసించే హెబిటేషన్ల తోపాటు జంతువుల వేట జరిగే అనుమానిత ప్రాంతాల్లో పెట్రోలింగ్ తోపాటు జమబంది నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేంజ్ పరిధి సెక్షన్ ఆఫీసర్లు,బిట్ అధికారులు కేసుపల్లి,గొత్తి కోయలు నివసించే రాంపురం అటవీ ప్రాంతంలో తనిఖీలు జరిపమన్నారు.అడవి జంతువులను విద్యుత్, ఉచ్చులతో వేటాడే వేతగాళ్ళను అరెస్ట్ చేసి చట్టప్రకారం శిక్షిస్తామని ప్రసాదరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు మల్లయ్య,లక్ష్మీనర్సు బిట్ అధికారులు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో కానరాని 108 అంబులెన్స్

- **ఆపదలో ఆదుకోక గాల్లో ప్రాణాలు**
- **గర్భిణీ తీవ్ర ప్రసవ వేదన, శిశువు పరిస్థితి విషమం**

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- అత్యవసర పరిస్థితుల్లో అపర సంజీవని లా అదుకునే 108 అంబులెన్స్ మండలంలో అందుబాటులో లేక గర్భిణీ తీవ్ర ప్రసవ వేదన కు గురైన సంఘటన మండలంలోని ముత్తునూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికీ చెందిన బోనాల లావణ్య గర్భిణీ ఆదివారం ఉదయం పురిటి నొప్పులు ఎక్కువ కావటంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సహాయం కోరారు. ఎన్ని సార్లు ఫోన్ లో ప్రయత్నం చేసినా సిబ్బంది స్పందించక పోవడంతో గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సంఘ రాజ మౌళి అతని ఆటో లో పెద్దపెల్లి జిల్లా ధర్మారం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మార్గం మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావటం, తీవ్ర రక్త స్రావం కావటంతో ఎన్ని సార్లు 108 అంబులెన్స్ సహయం కోరినా అంబులెన్స్ అందుబాటులో లేదనే సమాధానం చెప్పడంతో గత్యంతరం లేక గర్భిణీ నీ ధర్మారం ఆసుపత్రికి తరలించగా బాలికకు జన్మనిచ్చింది. శిశువు అరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స కోసం కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించారు. మండలానికి 108 అంబులెన్స్ కేటాయించాలి:

వెల్గటూర్ మండల వ్యాప్తంగా అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలు అందక ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కోకొల్లలనీ, మండలానికి 108 రావాలంటే ఇటు ధర్మపురి, గొల్ల పెల్లి మండలాల నుండి రావాలి అప్పటికే పరిస్థితి చేయి దాటిపోతుందనీ, మండలానికి 108 అంబులెన్స్ కేటాయించాలని ఎన్ని సార్లు విన్నవించినా పాలకులు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 108 అంబులెన్స్ సేవలను మండలములో ప్రవేశ పెట్టాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నేడు మటన్ షాపులు బంద్

**జీవహింస చేయరాదు మాంస విక్రయాలు చేయొద్దు.**
**ఆరెకటిక సంఘం మాంసం విక్రయదారుల నిర్ణయం.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 21/అక్షరం న్యూస్:

అయోధ్యలో రామ మందిర ప్రారంభం సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నేడు సోమవారం రోజున స్వచ్ఛందంగా మటన్,చికెన్ షాపులు బంద్ పాటిస్తున్నామని వినియోగదారులు సహకరించాలని ఆరెకటిక సంఘం కార్పొరేషన్ అధ్యక్షుడు గౌలికర్ రాము తెలిపారు. అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ఠ ఈ నెల 22న జరుగున్నది.పవిత్ర రామమందిర ప్రారంభోత్స వం సందర్భంగాన్నైనా జీవ హింస చేయకుండా ఉండాలని భావిస్తున్నాము.దేశ ప్రజలంతా సుఖశాంతుల కోసం కన్నుల పండువగా శ్రీరాముని గుడిని ప్రారంభిస్తున్న వేళ జీవ హింస చేయడం అసందర్భంగా ఉంటుందని తాము భావిస్తున్నాము.ఈ పండుగ సంపూర్ణంగా కొనసాగేందుకు తేది:22%--01--%2024 సోమవారం రోజున రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అన్నీ మాంసాహార దుకణాల్లో ఎలాంటి జీవిని వధించకుండా మాంసాన్ని విక్రయించ కుడా ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో మటన్, చికెన్ షాపులను బంద్ నిర్వహిస్తున్నాము.వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.



# పోలింగ్ కేంద్రాలను ఆస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్

- **బిఎల్వోలు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలి..**
- **జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్**

ఖమ్మం /తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్)

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో బిఎల్ఓ లు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, స్థానిక జిల్లా అటవీ అధికారి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమ ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, 100కు పైగా వయసున్న ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, చిరునామా మారిన ఓటర్ల పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఉన్న అన్ని పేర్లను పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలపై దృష్టి కేంద్రీకరించాలని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులపై సైతం దృష్టి సారించాలని అన్నారు. బిఎల్ఓ లకు ఎన్ని దరఖాస్తులు వచ్చినది, ఎన్ని పరిష్కరించినది అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని అర్హత గల ప్రతిఒక్కరు ఓటు హక్కును పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహె. స్వామి, బిఎల్ఓ, తదితరులు ఉన్నారు.





# ఫిలిమ్ మేకింగ్‌లో శిక్షణకు హాజరైన ఖని యూ ట్యూబర్స్



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 21/అక్షరం న్యూస్:

గోదావరిఖనికి చెందిన యూ ట్యూబర్స్ మేజిక్ రాజా, శంకర్,మహేష్ శనివారం మంచిర్యాలలో జరిగిన ఫిలిమ్ మేకింగ్ శిక్షణా శిబిరానికి హాజరై ప్రముఖ సినీ దర్శకుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సమాఖ్య సౌజన్యంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం నిర్వహించిన సినీ, టీవి, దర్శకులు, రచయితల శిక్షణా శిబిరంలో స్థానిక యూ ట్యూబర్స్ మేజిక్ రాజా,శంకర్,గొట్టె మహేష్ పాల్గొని 'మూలకథ, సన్నివేశ ప్రాధాన్యత,పాత్రల రూపకల్పన,ప్రారంభ- ముగింపు సన్నివేశాలు,సంఘటనల సృష్టి,24 శాఖలపై అవగాహన,స్క్రీన్ ప్లే,నటీనటులు,సాంకేతిక నిపుణుల ఎంపిక'తదితర అంశాలలో శిక్షణ పొందారు.రాష్ట్ర తెలుగు టెలివిజన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు 'నాగబాల'సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా శిబిరంలో ప్రముఖ సినీ దర్శకులు వియన్ ఆదిత్య, ప్రేమ్ రాజ్,ప్రవీణ్ చందర్,ప్రముఖ స్క్రీన్ ప్లే, సినీ రచయిత శ్రీశైల మూర్తి,మానస్ శిక్షకులుగా వ్యవహరించగా ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.పార్థ సారథి,కలెక్టర్ బదావత్ సంతోష్,విజయ్ కుమార్ తదితరులు ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించారు.ఇంకా ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి సుమారు 160 మందిశిక్షణార్థులు హాజరయ్యారు.కాగా పెద్దపల్లి జిల్లాలో ని ఆసక్తిగల యూ ట్యూబర్స్,నటీ నటులకు,రచయితలకు శిక్షణని చ్చేందుకు గోదావరి ఖనిలో వర్క్ షాప్ నిర్వహించాలని తాను కోరగా సానుకూలంగా స్పందించిన సురేష్ కుమార్ మార్చిలో నిర్వహించడం కోసం ప్లాన్ చేస్తామని తెలిపారని రాజా పేర్కొన్నారు.

## కామ్రేడ్ లెనిన్ ఆశయాల వెలుగులో కార్పొరేట్ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం...

- **కే.విశ్వనాథ్ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 21/అక్షరం న్యూస్:

సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని తిలక్ నగర్ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కామ్రేడ్ వి ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సభ జరిగింది.ఈ సభలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె విశ్వనాథ్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కష్టజీవుల విముక్తి కోసం మార్క్స్, ఎంగిల్స్ లు సిద్ధాంతాన్ని రూపొందిస్తే ఆ సిద్ధాంతం వెలుగులో కామ్రేడ్ లెనిన్ 1917లో విప్లవాన్ని తీసుకొచ్చారు. అదే అక్టోబర్ విప్లవం అని అంటారు. జార్ చక్రవర్తుల నిరంకుశ పాలనలో ఆ దేశ ప్రజలను అణచివేత, హింసకు గురిచేస్తూ ప్రజలను బానిసలుగా మార్చి తినడానికి లేని పరిస్థితుల్లో ప్రజలందరినీ విప్లవానికి సన్నద్ధం చేసి ఆ ప్రజల్ని పోరాటాల వైపు నడిపించి విప్లవాన్ని తీసుకొచీన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని 1917 అక్టోబర్ (నవంబర్ 7) విప్లవం అంటారు.ఆ విప్లవం విజయం సాధించి ఆ దేశంలో మొట్ట మొదటి సారిగా ప్రపంచంలో కమ్యూనిస్టు సిద్ధాంతం వెలుగులో సోషలిస్టు విజయాన్ని సాధించిన చరిత్ర కామ్రేడ్ లేనిన్ దని అన్నారు.1917లో విప్లవ విజయాన్ని సాధించి 1924 జనవరి 21న మరణించాడు కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి ప్రజలకు విముక్తి కలిగించిన వ్యక్తి కామ్రేడ్ లేనినని ఆయన ఆశయ సాధన కోసం ఈ దేశంలో ఉన్నటువంటి ఫాసిస్టు పాలనకువ్యతిరేకం గా పోరాడుతూ ఈ దేశంలో సోషలిస్టు విజయాన్ని సాధించే లక్ష్యంతో పోరాట కర్తవ్యాలను రూపొందించు కొని ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ప్రసాద్,సిహెచ్ శేఖర్, కే.సంపత్,సిహెచ్ రమేష్,పి వెంకన్న,సిహెచ్ ఐలయ్య, ఈ ముత్తన్న,ఎండి కాసిం,ఏ బానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్రతో కేఏ పాల్ భేటీ..



ఖమ్మం/తల్లాడ జనవరి 21( అక్షరంన్యూస్)

హైదరాబాద్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో.. ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన కేఏ పాల్.. ఆయనతో సుమారు గంట పాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో కాపుల స్థితిగతులు.. రాజకీయ చైతన్యం.. కాపుల ఓటు బ్యాంకు.. ఐక్యత.. రాబోయే ఏపీ ఎన్నికల్లో కాపులు తీసుకోవాల్సిన నిర్ణయాధికారం తదితర అంశాలు వీరి మధ్య చర్చ కు వచ్చాయి.

# ఓటరు నమోదును పరిశీలించిన ఆర్డీవో



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) జనవరి 21:

ఎన్ని కల సంఘం చేపట్టిన స్పెష ల్ డ్రైవ్లో భాగంగా రెండవరోజు ఆది వారం మండల కేంద్రం తో పాటు నిడిగొండ పోలింగ్ కేంద్రాలను స్టేషన్ ఘనాపూర్ ఆర్డీవో వాసం రాంమూర్తి పరిశీలించారు, ఓటరు నమోదు ప్రక్రి యను, జాబితాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఈనెల 6న వెల్లడిం చిన ఓటరు ముసాయిదాను సరి చూసుకోవాలని బీఎల్వోలు, సూపర్వైజర్లకు సూచించారు. జాబితాలో చనిపోయిన వారి పేర్లు ఉంటే నోటీసులు జారీ చేసి తొల గించాలన్నారు. ఒకరికి రెండు ఓట్లు ఉంటే విచారణ జరిపి తీసివేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఫారం -6 ద్వారా నూతన ఓటరుగా పేర్లు నమో దు చేసుకోవాలని, అభ్యంతరాలు ఉంటే ఫారం -7లో సూచించాలని ఓటర్లకు సూ చించారు. ఏమైనా సందేహాలు ఉంటే పోలింగ్ కేంద్రాలకు వెళ్లి బీఎల్ వోల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఆయన వెంట తహసిల్దార్ యుగంధర్ , సూపర్వైజర్లు కవిత, సరస్వతి బీఎల్వోలు ఉన్నారు

# డీ 86 కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

- **గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం**



చొప్పదండి /కరీంనగర్,జనవరి 21 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భూపాలపట్నం నుండి వెదురు గట్ట వెళ్ళు డి 86 కెనాల్ నందు ఒక గుర్తు తెలియని మగ మృతదేహం ఉన్నదని సమాచారం రాగా భూపాలపట్నం కార్యదర్శి ఫిర్యాదు తీసుకొని డెడ్ బాడీని బయటకు తీసి సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి ఫోటోలు తీసుకోవడమైనదని చొప్పదండి ఎస్సై ఉపెంద్రాచారి తెలిపారు. ఈయొక్క మృతదేహం పూర్తిగా కుళ్ళిన స్థితిలో, అలాగే దాదాపు పది - పదిహేను రోజుల మధ్యలో చనిపోయినట్టు తెలుస్తుందని,మృతుని ఎత్తు ఐదు ఫీట్ల ఐదు ఇంచులు ఉంటుందని, మృతుని వయస్సు సుమారు 40- 45 సంవత్సరాలు ఉంటాయని,మృతదేహంపై ఎలాంటి దుస్తులు వస్తువులు లేవని పోలీసులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా హర్కర వేణు నియామకం పట్ల హర్షం





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 21/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కాబినెట్ హెూదా గా హార్కర వేణుగోపాల్ రావు నియామకం పట్ల రామగుండం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రామగుండం పట్టణ%శీ% లోని మస్జీద్ టర్నింగ్ లో ఆదివారం బానాసంచ కాల్చి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పళ్ళికొండ శ్యామ్,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎండీ రహీమ్,ఎస్సి సెల్ నాయకుడు ఆరుముల్లా బాబు,అంతర్గామ్ మండల కాంగ్రెస్ నాయకుడు మందాల నరేందర్,రియాజ్,అలీ,జావేద్, ఖాన్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పని చేయాలి...

**ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలి**











- **మంత్రి పొంగులేటి**
- **పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పనులపై మంత్రి పొంగులేటి సమీక్ష...**

ఖమ్మం /తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్ )

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం వుండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు.

మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో, అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి, 100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనుల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. పెద్దతాండ, ఏదులాపురం, గుడిమల్ల, చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గొర్రెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ప్రచార కార్యదర్శిగా గంగిడి





జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 21: మండలం లోని నిడిగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగిడి లక్ష్మారెడ్డి ని స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ ఆదివారం టిపిసి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిరా చేతుల మీదుగానియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గంగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇంచార్జి బాధ్యతను అప్పగించినందుకు సింగపురం ఇందిరా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు.తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కోల్ల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, కొంరెల్లి కి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటిని కలిసిన సర్పంచ్ పరికపల్లి శ్రీను





ఖమ్మం/ తల్లాడ జనవరి 21 (అక్షరం న్యూస్)

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు ఆదివారం ఖమ్మంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. అనంతరం ఆయన పొంగులేటితో కలిసి నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పరికపల్లి మాట్లాడుతూ మంత్రిని మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలందరికీ ప్రజాపాలన ఆరు గ్యారంటీలను అమలు చేస్తారన్నారు. మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో జిల్లా సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు మండల నాయకులు అన్నారు.

# ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత లెనిన్





### లెనిన్ శత వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు

ఖమ్మం/తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్)

ప్రపంచ మానవాళి విముక్తికై కృషిచేసి ప్రపంచంలోనే తొలి సోషలిస్టు రాజ్యాన్ని సాధించిన మహా నాయకుడు విముక్తి ప్రదాత లెనిన్ అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన "లెనినిజం %--% సమకాలీన ప్రపంచం" అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాల నుండి కొనసాగిన దోపిడీని తుదముట్టించి సమ సమాజాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. మార్క్స్ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఆచరణలోకి ఆయన తీసుకువచ్చారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, సంపద ప్రజలందరికీ సమానంగా అందాలని లెనిన్ ఆకాంక్షించారని అన్నారు. లెనిన్ భారత స్వాతంత్ర్యోద్యమాన్ని కూడా బలపరిచారని తెలిపారు. బ్రిటిష్ వలస పాలన అంతం కావాలని, అందుకోసం పోరాడుతున్న భారత ప్రజలకు లెనిన్ సంఘీభావం తెలిపారని అన్నారు. ప్రపంచ శ్రామిక ప్రజలందరికీ సకల సౌకర్యాలు అందాలని, అది సోషలిస్టు వ్యవస్థలోనే సాధ్యమని లెనిన్ భావించారు. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం, జిల్లా కమిటి సభ్యులు బండారు రమేష్, ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు, డా"భారవి తదితరులు పాల్గొన్నారు.

# బాడ్మింటన్ పోటీల్లో ఖమ్మం క్రీడాకారుడి ప్రతిభ..





### విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు..

ఖమ్మం/ తల్లాడ జనవరి 21 (అక్షరం న్యూస్)

జనవరి 11 నుంచి 15 వరకు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగినటువంటి జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ బాడ్మింటన్ పోటీలలో లో ఖమ్మానికి చెందిన రాహుల్ ఆజాద్ ద్వితీయ స్థానంలో నిలవడం విశేషం. గత నెల తమిళనాడులోని వెల్లూరులో జరిగినటువంటి సౌత్ జోన్ పోటీల్లో విజేతగా నిలవడం ద్వారా జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగింది. తండ్రి ఖమ్మం జిల్లా సీనియర్ క్రికెటర్ తల్లాడ మండలంలో ఉపాధ్యాయుడు తాళ్లూరి విజయ్ కుమార్ ప్రోత్సాహంతో తన 7వ ఏట జూబ్లీ క్లబ్ లో బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్ దగ్గర బ్యాట్మెంటన్ లో ఓనమాలు నేర్చుకున్న రాహుల్ అనంతరం జిల్లా సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఉప్పల్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం ఇండోర్ బ్యాట్మెంటన్ అకాడమీలో సుధాకర్ రెడ్డి గారి దగ్గర శిక్షణకు ఎంపికయ్యాడు. అనంతరం హైదరాబాదులో అంతర్జాతీయ స్థాయి శిక్షకులైనటువంటి భాస్కర్ బాబు పుల్లెల గోపీచంద్ ల వద్ద శిక్షణ తీసుకుంటూ జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచాడు. ఖమ్మంలోని త్రివేణి స్కూల్ లో పదవ తరగతి వరకు చదివి కృష్ణవేణి కాలేజీ లో ఇంటర్ పూర్తి చేసి ప్రస్తుతం కే ఎల్ యూనివర్సిటీ లో గ్రాడ్యుయేషన్ చదువుతున్నాడు.

సాధించిన విజయాలు

-అల్ ఇండియా యూనివర్సిటీ రన్నర్స్

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వినర్స్

-నేషనల్ ఛాంపియన్ షిప్-2023కి ఎంపిక,జూనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్-2023 ఎంపిక సబ్ జూనియర్ స్టేట్ రన్నర్ అప్-2019జూనియర్ స్టేట్ రన్నర్-2023


సీనియర్ స్టేట్ విన్నర్-2022 జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచటం ద్వారా ఖేలో ఇండియా పోటీలకు ఎపికవ్వటం విశేషం. రాహుల్ ఆజాద్ ను ఖమ్మం జిల్లా బాట్మింటన్ అసోసియేషన్ తరుపున గంటా వెంకట్ రావు, అధ్యక్షులు తమ్మినేని వెంకట్‌రావు,కార్యదర్శి ఉప్పల్ రెడ్డి, చంద్ర శేఖర్, ఇతర సభ్యులు అభినందించారు.

# వీరన్న బ్రహ్మోత్సవాలు విజయవంతం

### మంత్రి పొన్నం ను కలిసిన ఆలయ ఈవో

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 21 (అక్షర న్యూస్):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ అర్చకులు ఆదివారం రోజున రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి స్వయం భూ రాజేశ్వర స్వామి దేవస్థానంలో మంత్రి పొన్నం ను కలిసి వీరభద్ర స్వామి తీర్థప్రసాదాలు అందించారు. జాతర బ్రహ్మోత్సవాల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సహాయ సహకారాలు అందించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి పొన్నంకు కొత్తకొండ ఆలయ ఉప ప్రధాన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, ఆలయ సిబ్బంది రాజు ఉన్నారు.




# ఇండియన్ మిలిటరీ ఇంజనీరింగ్ ట్రైనీ ఇంజనీరింగ్ అధికారులకు స్వాగతం

- స్వాగతం పలికిన ఎంపీపీ చిలుక రవీందర్, మండల అధికారులు

చొప్పదండి /కరీంనగర్, జనవరి 21 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి విచ్చేసిన మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్ లోని ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ హెూదా గల ట్రైనీ అధికారులకు చొప్పదండి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ ఘన స్వాగతం పలికారు. ఈ యొక్క కార్యక్రమంకి వచ్చిన అధికారులు గోపాల్ సింగ్ , సనత్ రెడ్డి , రాంచందర్ , శ్వేత ఉపాధ్యాయ్ , సాక్షి ముద్లియర్ , సఫల్ తా వారికి సుస్వాగతం పలుకుతూ, చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామ పంచాయితీ అన్ని సౌకర్యాలకు నెలవైనదని,పాలక వర్గం గాని ప్రజా ప్రతినిధులు గ్రామ స్థాయి అధికారులు అందరూ వారితో వుండి వారికి సపర్యలు అందిస్తూ వారికి సేవలు అందించాల్సిందిగా కోరుతూ , ఇక్కడ వీరు 25 వ తేదీ వరకు శిక్షణలో భాగంగా ఇక్కడికి రావడం జరిగిందని ఎంపీపీ తెలిపారు. మండల ప్రజా పరిషత్ లో జరిగే సర్వ సభ్య సమావేశానికి హజరు అయి మండల పరిధిలో ఉన్నటువంటి అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు అందరూ ఆ సభలో వుంటారని,గ్రామ అభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది అనే విషయాల పైన సుదీర్ఘ చర్చ జరుగుతుంది కాబట్టి ట్రైనీ అధికారులను అక్కడికి ఆహ్వానించామని, ట్రైనీ అధికారులకి ఇక్కడికి వచ్చినవారు మన అతిథులు అని ప్రజలందరికీ పరిచయం చేస్తూ మండల స్థాయి అధికారులను పరిచయం చేస్తూ గ్రామ పరిపాలకులకు, ప్రజలకు అందరికీ పరిచయం చేస్తూ వీరందరికీ మీరు అందుబాటులో వుండి కావాల్సిన సేవలు అందించాల్సి వుందిగా వారిని కోరినారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీడీవో స్వరూప , ఎంపిఓ రాజ్ గోపాల్ రెడ్డి , పంచాయతీ రాజ్ ఏఈ విజయ సారధి , జాతీయ ఉపాధి హామీ ఏపిఓ రాజు , ఐకేపీ ఏపీఎం నర్మద , డాక్టర్ శైలెందర్ , వైద్య సిబ్బంది , కార్యదర్శి మేహతబ్ గారు, గ్రామ పంచాయితీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు , విఓ లు మంగ గారు, కవిత గారు, అంగన్వాడీ టీచర్ స్వరూప, ప్రజలు , మొదలగు వారు పాల్గొన్నారు.



# శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా చిత్రలేఖన పోటీ



జ్యోతి నగర్ జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా విద్యార్థులకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో అయోధ్య చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఎన్ టి పి సి పెర్మనెంట్ టౌన్షిప్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను ప్రారంభించారు. అయోధ్య రామ జన్మభూమి కి సంబంధించిన వాటిని చిత్రలేఖన పోటీ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి చెందిన విద్యార్థులకు మూడు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నట్లు వికాస తరంగిణి నాయకులు కొలిపాక శ్రీధర్ తెలిపారు

# బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యం

- బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్...



భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 21/అక్షరం న్యూస్ :

బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పట్టణం లోని ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ హాల్ నందు అసెంబ్లీ అధ్యక్షుడు చెనిగరపు నిరంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శుద్ధమైన మంచినీరు అందించడంలో అదేవిదంగా కనీస అవసరాలైన విద్య,వైద్యం అందించడంలో పాలకులు పూర్తిగా విపలమవుతున్నారని విమర్శించారు. జనాభాలో 90 శాతానికి పైగా ఉన్న బహుజనుల హక్కులను, స్వేచ్చను అగ్రవర్ణ పాలకులు కాలరస్తున్నరని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3 జనరల్ అసెంబ్లీ స్థానాల్లో బహుజనులకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందనీ,భవిష్యత్తులో జరగనున్న పార్లమెంట్,ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటినుండే సమాయత్తం కలవాలి కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యధిక ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కొరకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా మహిళా కన్వీనర్ ఎర్రంశెట్టి రాజేశ్వరి, సాయి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 21/అక్షరం న్యూస్ :

నేడు కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని తెలిపారు . ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం






జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 21 : ఆర్టీసీ గరుడ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో హనుమకొండ హైదరాబాద( 163)నేషనల్ హైవే పై ఆదివారం రాత్రి చోటు చేసు కుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి హనుమకొండ వైపు వస్తున్న వరంగల్ 1 డిపోకు చెందిన టిఎస్ఆర్టిసి గరుడ బస్ మండలకేంద్రానికి చేరుకోగానే అప్పటికే నేషనల్ హైవేపై రోడ్డు మధ్య డివైడర్ పై నిల్చున్న గుర్తుతెలియని వ్యక్తి ఒక్కసారిగా వేగంగా వస్తున్న గరుడ బస్సుపైకి దుకగా బస్ అద్దానికి తగిలి రోడ్డు మీద పడి తలకు తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని వివరాలు సేకరించే పనిలో నిమగ్న మయ్యారు. మృతదేహాన్ని పోలీసులు ప్రైవేటు వాహనంలో జనగామ ఏరియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. మృతుని జేబులో సింగరాయపల్లి నుండి జనగామ వైపు వెళ్ళున్న టికెట్ పోలీసులకు లభించింది. మృతుని ఒంటిపై బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, బూడిద రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడు. అతని ఆచూకీ సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే రఘునాథపల్లి పోలీస్ స్టేషన్లో 8712685211 నెంబర్లలో సంప్రదించాలని పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# విదేశాల్లో హనుమాన్ భారీ కలెక్షన్లు

హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్ )

తెలుగు సినిమాకి విదేశీ మార్కెట్ ఇప్పుడు చాలా కీలకం అయింది. ముఖ్యంగా అమెరికాలో వున్న తెలుగు ప్రేక్షకులు తెలుగు సినిమాలని విపరీతంగా ప్రోత్సహిస్తారు. అందులోకి ఆ సినిమా బాగుంటే, ఇక ఆ సినిమాకి కాసుల వర్షమే కురుస్తుంది అక్కడ. సంక్రాంతి పండగకి తెలుగు సినిమాలు నాలుగు విడుదలయితే, అందులో చిన్న సినిమా అయిన 'హనుమాన్' సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా లో తేజ సజ్జ కథానాయకుడు, నిరంజన్ రెడ్డి నిర్మాత.




ఈ సినిమా ఇప్పుడు ఇంకో చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు విడుదలైన తెలుగు సినిమాలలో ఈ చిన్న సినిమా అయిన 'హనుమాన్' ఎక్కువ కలెక్షన్స్ చేసిన మొదటి ఐదు సినిమాల్లో ఒకటిగా చేరింది. ఇది మొత్తం చలన చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు విడుదలైన సినిమాలన్నిట్లో ఐదో సినిమాగా నిలిచింది అంటే, ఈ 'హనుమాన్' ఒక చరిత్ర సృష్టిస్తోంది అనే చెప్పాలి. మొదటి నాలుగు సినిమాలు పెద్ద నటులు, పెద్ద దర్శకులు, పెద్ద బ్జడెట్ సినిమాలు కావటం, వారితో పోలిస్తే పోలిస్తే 'హనుమాన్' లాంటి చిన్న సినిమా వాటి పక్కన ఉండటం నిజంగా ఒక అద్భుతమే అని చెప్పాలి. విదేశీ మార్కెట్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఎక్కువ కలెక్షన్స్ పొందిన మొదటి నాలుగు సినిమాలు వరసగా బాహుబలి 2, ఆర్ఆర్ఆర్, సలార్, బాహుబలి 1 కావటం విశేషం. ఇప్పుడు ఐదో సినిమాగా 'హనుమాన్' చేరటం ఒక చరిత్ర, అద్భుతం. ఈ సినిమా ఇంకా నడుస్తోంది, ఇంకా ఎక్కువ కలెక్టు చేసే అవకాశాం కూడా వుంది.

# విజయ్ సరసన తృప్తి దిమ్రి ?

హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్ )

లైగర్ డిజాస్టర్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఓ సాలిడ్ సక్సెస్ కోసం ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. గత ఏడాది వచ్చిన 'ఖుషి' ఆ రేంజ్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఫ్యామిలీ లవ్ ఎంట్టంల్గ÷నర్ గా రూపొందిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. కానీ రౌడీ హీరో నుండి ఫ్యాన్స్ మాత్రం బ్లాక్ బస్టర్ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి పవర్ఫుల్ పోలీస్ పాత్రతో ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలకు కమిట్ అయ్యాడు. అందులో జెర్సీ మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ఒకటి. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్

పాత్రలో కనిపించనున్నాడు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన శ్రీ లీలను హీరోయిన్గా తీసుకున్నారు. ఎప్పుడో మొదలవ్వాల్సిన ఈ మూవీ షూటింగ్ శ్రీ లీల వల్లే ఆలస్యం అయ్యింది. శ్రీలీలా వరుస సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్టు కోసం డేట్స్ కేటాయించలేకపోయింది. దాంతో ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లకుండా వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని, తన ప్లేస్‌లో రష్మిక మందనని తీసుకున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని మూవీ టీం క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచి నిజంగానే శ్రీలీలా తప్పుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె స్థానంలో యానిమల్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా



నటించిన బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి తో పాటూ 'సప్త సాగరాలు దాటి' హీరోయిన్ రుక్మిణి వసంత్ లను మూవీ టీం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. యానిమల్ మూవీలో కనిపించింది కాసేపే ఆయన తన గ్లామర్ ట్రీట్ తో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంది తృప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత సోషల్ మీడియాలో నేషనల్ క్రష్ గా మారిన ఈ ముద్దుగుమ్మని ఇప్పుడు హీరోయిన్ గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమెతో పాటు 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన న్యాచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ను కూడా మరో ఆప్షన్ గా పెట్టుకున్నారట. మరి ఈ ఇద్దరిలో విజయ్ దేవరకొండ సరసన ఎవరు నటిస్తారనేది త్వరలోనే తెలియనుంది. కాగా మార్చిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ పరశురామ్ దర్శకత్వంలో నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' షూటింగ్ చివరి దశలో ఉంది. గీత గోవిందం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనా నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పెళ్లి చేసుకోబోతున్న సొనారికా



హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్ )

సొనారిక భదోరియా 'మహాదేవ్' అనే పౌరాణిక సీరియల్ లో శివుడు భార్య పార్వతి పాత్రలో కనిపించి టీవీ ప్రేక్షకులకు ఎంతో సుపరిచితం అయింది. ప్రతి ఇంట్లోనూ ఆమె పేరు తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు, ఎందుకంటే ఆ పౌరాణిక సీరియల్ అంతగా విజయం సాధించింది. ఆ తరువాత సొనారిక తెలుగు సినిమా ప్రేక్షకులకి కూడా పరిచయం అయింది. మంచు విష్ణు, రాజ్ తరుణ్ నటించిన 'ఈడో రకం ఆడో రకం' సినిమాలో సొనారిక ఒక కథానాయకురాలిగా నటించింది. అంతకు ముందు నాగ శౌర్య కథానాయకుడిగా నటించిన 'జాదూగాడు' సినిమాతో కథానాయకురాలిగా తెలుగు తెరకి పరిచయం అయింది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'స్పీడున్నోడు' సినిమాలో కూడా కథానాయకు రాలిగా నటించింది. కానీ ఆ తరువాత ఎందుకో ఆమెకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు, మళ్ళీ ముంబై వెళ్ళిపోయింది. 2022లో సోనారిక తన ప్రియుడు, వ్యాపారవేత్త అయిన వికాస్ తో నిశ్చితార్థం చేసుకుంది, కానీ వివాహం ఎప్పుడు చేసుకుంటుంది అనే విషయం మాత్రం అప్పుడు చెప్పలేదు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఆమె తన వివాహం ఫిబ్రవరి 18న చేసుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. అప్పుడెప్పుడో నిశ్చితార్థం చేసుకున్న సోనారిక పెళ్లి ఇప్పుడు చేసుకోవాలని అనుకోవడం ఆసక్తికరం. అయితే వాళ్ళిద్దరి సామాజిక మాధ్యమాల్లో ఈ ఇద్దరూ కలిసి వున్న ఫోటోలు చాలానే పోస్ట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులు కోరిక మేరకి ఈ ఇద్దరూ ఇక వివాహం బంధంలోకి అడుగుపెట్టాలని భావించినట్టుగా తెలుస్తోంది. అందుకే ఫిబ్రవరిలో పెళ్లి ముహూర్తం ఖరారు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఫిబ్రవరి 18న రాజస్తాన్‌లో ఈ వివాహం జరగనుందని, దీనికి దగ్గర బంధుమిత్రులు, సన్నిహితులు మాత్రమే హాజరువతారని సమాచారం. రాజస్తాన్ లోని రణతంబోర్‌లోని సవాయ్ మాధోపూర్‌లో ఘనంగా వీరి వివాహ వేడుక జరగనుందని అంటున్నారు. అధికారికంగా మాత్రం సమాచారం ఇవ్వాల్సి ఉందని తెలుస్తోంది. 2022 మే 19న తనకు కాబోయే భర్త వికాస్ తన చేతికి రింగ్ తొడిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది.ఆ పోస్ట్‌లో అతడికి బర్త్‌డే విషెస్ చెబుతూ తనకు కాబోయే భర్త అని ఆమె అనటం విశేషం. వీళ్లిద్దరూ చాలాకాలం పాటు డేటింగ్ లో వున్నారని వీరిద్దరి సన్నిహితులు చెపుతూ వుంటారు.

## అందాల ఆరబోతలో కృతిసనన్

హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్ )



హిందీ పరిశ్రమలో ఇప్పుడు అగ్ర నటీమణుల్లో వున్న కృతి సనన్ అందాల ఆరబోతలో ముందున్నది. తన అందచందాలతో కుర్రాకరును పిచ్చెక్కిస్తోంది. మొదటి సినిమా తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు పక్కన '1: నేనొక్కడినే' సినిమాలో కథానాయికగా నటించింది. కృతి సనన్ ఆ తరువాత మరొక్క తెలుగు సినిమా మాత్రమే చేసింది. తరువాత హిందీ పరిశ్రమకి వెళ్ళిపోయింది.గత సంవత్సరం కృతి సనన్ హిందీ సినిమాలు మూడు విడుదల య్యాయి. అందులో అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన 'ఆల వైకుంఠపురంలో' సినిమాని హిందీలో 'షెహ జాద' అనే పేరు మీద రీమేక్ చేశారు. ఇందులో కార్తీక్ ఆర్యన్ కథానాయకుడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర నడవలేదు. తరువాత తెలుగు నటుడు ప్రభాస్ తో పాన్ ఇండియన్ సినిమాగా 'ఆదిపురుష్' లో సీతామాతగా కృతి సనన్ చేసింది. కానీ ఈ సినిమాకి వచ్చినన్ని విమర్శలు ఇంకే సినిమాకీ రాలేదేమో అనిపిస్తుంది. తరువాత 'గణపత్' అని ఇంకో సినిమా విడుదలైంది. టైగర్ ష్రాఫ్ ఈ సినిమాలో రెండు పాత్రల్లో కనపడితే, కృతి సనన్ కథానాయికగా నటించింది. ఇందులో లెజెండరీ నటుడు అమితాబ్ బచ్చన్ ఒక ప్రత్యేక పాత్రలో కనిపిస్తారు. అయినా ఈ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర చతికల బడింది. కానీ సంతోషకరమైన వార్త ఏంటంటే, గత సంవత్సరం జాతీయ అవార్డు అందుకున్న వాళ్లలో కృతి సనన్ కూడా వుంది. 'మిమి' సినిమాలో ఆమె చేసిన పాత్రకి గాను ఉత్తమ నటిగా కృతి సనన్ ఈ జాతీయ అవార్డు అందుకుంది. ఈ సంవత్సరం కృతి సనన్ సినిమా 'తెరి బాతొన్ మె ఐసా ఉజా జియా' వచ్చేనెల అంటే ఫిబ్రవరి 9న విడుదలవుతోంది. షాహిద్ కపూర్ కథానాయకుడు, ఇందులో కృతి సనన్ ఒక రోబోట్ గా కనిపించనుంది. ఈ సినిమా ట్రైలర్, పాటలు చూస్తే ఆమె రోబోట్ గా చేసింది అని అర్థం అవుతోంది. ఈ సినిమా ప్రచారాలు మొదలుపెట్టేసింది కృతి సనన్. ఆ సందర్భంగా తీసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. ఈ సినిమా అయినా విజయం సాధిస్తుందని, కృతి సనన్ ఈ సంవత్సరం విజయంతో మొదలు పెడుతుందని ఆమె అభిమానులు ఎదురు చూస్తున్నారు.

## నాని సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు పొందిన దిల్ రాజు

హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్ )



నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' షూటింగ్ జరుగుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ తమిళ నటుడు ఎస్ జె సూర్య విలన్ పాత్రలో కనపడతారు. డీవీవీ దానయ్య దీనికి నిర్మాత. శనివారంనాడు ఈ సినిమా గురించి ఒక ముఖ్యమైన వార్త ఈరోజు విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు, అతని సోదరుడు శిరీష్ నిర్మాణ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ 'సరిపోదా శనివారం' సినిమా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డిస్ట్రిబ్యూష్రన్ హక్కులు తీసుకున్నట్టుగా సామజిక మాధ్యమం వేదికగా ప్రకటించింది. శనివారం కావటంతో ఈ సినిమా టైటిల్ కూడా అలాగే ఉండటంతో ఈరోజు ఈ ప్రకటన రావటం ఆసక్తికరం. ఇలా సినిమా నిర్మాణంలో ఉండగానే థియేటర్ హక్కులు కొనుక్కోవటం పరిశ్రమలో ఒక చర్చగా నడుస్తోంది. ఈ సినిమా మీద ఇప్పటికే క్రేజ్ ఉన్నప్పటికీ, దిల్ రాజు ఇలా థియేటర్ హక్కులు తీసుకోవటంతో మరింత ఆసక్తికరం పెరిగింది అని అంటున్నారు. ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుంది అని కూడా తెలుస్తోంది.

## దేవరతో పోటీ పడనున్న అక్షయ్ సినిమా







హైదరాబాద్, జనవరి 21 (అక్షరం న్యూస్ )

బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ , టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బడే మియాన్ చోటే మియాన్' .ఈ సినిమాకు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుండగా.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా కథనాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్‌తో పాటు రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాను రంజాన్ కానుకగా ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీనితో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ గన్స్ పట్టుకోని ఫూల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నారు. ఇక ఈ సినిమా టీజర్‌ను రిపబ్లిక్ కానుకగా జనవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే మరోవైపు రంజాన్ కానుకగా టాలీవుడ్ నుంచి మరో పాన్ ఇండియా సినిమా రిలీజ్ కాబోతుంది. టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## ఫిబ్రవరి 6 లోపు పెద్దపల్లి మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి....

- పెద్దపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై. సుజాత
- సి.ఈ.సి., ఎం.ఈ.సి.కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -21 అక్షరం న్యూస్:** ఫిబ్రవరి 6 లోపు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సి.ఈ.సి.,ఎం.ఈ.సి. కోర్సులలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ వై. సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరములో సి.ఈ.సి., ఎం.ఈ.సి. కోర్సులలో ఫిబ్రవరి 6 లోపు ఆఫ్ లైన్ ద్వారా, ఆన్ లైన్ లో www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. వివరాలకు 9603313883, 8328676648 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని వై. సుజాత ఆ ప్రకటనలో తెలిపారు.

## సర్వాయిపేట శివాలయం అర్చకులు మఠం కుమారస్వామి అనారోగ్యంతో మృతి



**కరీంనగర్/సైదాపూర్,జనవరి21(అక్షరం న్యూస్):** మండలంలోని సర్వాయిపేట శివాలయం అర్చకులు మఠం కుమారస్వామి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.ఆదివారం ఆయన భౌతిక కాయానికి బీజేపీ జాతీయ కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ నివాళులు అర్పించారు.

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభక్క ను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**కరీంనగర్/సైదాపూర్,జనవరి21(అక్షరం న్యూస్):** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభక్కను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదివారం పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ భర్త గాలన్న అనారోగ్యం తో మృతి చెందిన విషయం విదితమే.చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ ఆదివారం వారి స్వగృహం వెంకటేశ్వరపల్లి లో మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభక్కను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఇక్కడ బిఆర్ఎస్ గంగాధర మండల అధ్యక్షులు మేచినేని నవీన్ రావు,గంగాధర మార్కెట్ మాజీ చేర్మెన్ సాగి మహిపాల్ రావు, రామడుగు మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి,దూలం శంకర్ గౌడ్,గడ్డం స్వామి,కర్ణాకర్,తిరుపతి తదితరులు ఉన్నారు.

## వెన్నంపల్లిలో స్వాతంత్ర్య సమర యోధురాలు బుచ్చమ్మ ప్రథమ వర్ధంతి

- నివాళులు అర్పించిన భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు



**కరీంనగర్/సైదాపూర్,జనవరి21(అక్షరం న్యూస్):** మండలంలోని వెన్నం పల్లి గ్రామంలో ప్రముఖ స్వతంత్ర్య సమర యోదురాలు దివంగత ఇజ్జగిరి బుచ్చవ్వ ప్రథమ వర్ధంతి వేడుకలు వెన్నంపల్లి గ్రామంలో నిర్వహించగా ఆదివారం భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ.. బుచ్చవ్వ జీవిత కాలంలో చాలా నీతి నిజాయితీగా ఉండేదనీ,రజాకార్ల పోరాటం కళ్ల నిండ చూసిన వ్యక్తి అని,దేశ భక్తి అంటే ఆమెకి చాలా ఇష్టం అని, మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారనీ,బుచ్చవ్వ కు సంతానం ఏడుగురు కుమారులు,ఒక కుమార్తె మనుమల్లు,మానవరాల్లు వివిధ ఉన్నత హోదాల్లో స్థిరపడ్డారనీ అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు,బందు మిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి కాషాయ జండా పంపిణీ



**రాజన్న సిరిసిల్ల/రుద్రంగి/జనవరి 21(అక్షరం న్యూస్):** నేడు అయోధ్యా రామమందిరంలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా శ్రీ రామా జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రాముడి కాషాయ ధ్వజం జెండాను రుద్రంగి మండల కేంద్రం లో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీ రామా జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.సోమవారం రోజున అయోధ్యా రామమందిరంలో శ్రీ బాల రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఇంటిపై శ్రీ రాముడి కాషాయ ధ్వజం జెండా ఎగురవేయలని అలాగే అక్షింతలను ఆశీర్వచనంగా తీసుకొని ప్రతి ఇంటి ముందు దీపాలను వెలిగించి పండగల శ్రీ బాల రాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవన్నీ జరుపుకోవాలని కోరారు.శ్రీ రాముడి ప్రాణప్రతిష్ఠ జరిగే సమయంలో రుద్రంగి హనుమాన్ ఆలయంలో భజన కీర్తనలు ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నేడు ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన



**ఖమ్మం జిల్లా/ఖమ్మం రూరల్ / జనవరి 21 /అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కార్పొరేట్ మలీదు జగన్ ఆదివారం తెలిపారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలంలోని కె.వి బంజర పంగిడి ఈర్లపూడి కోయచలక గ్రామాలలో పర్యటిస్తారని పేర్కొన్నారు.ఈ పర్యటనలో భాగంగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని అని తెలిపారు. రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.


# కాంగ్రెస్ హయాంలోనే దళితులకు న్యాయం

- నిరుపేదలకు అండగా ఉంటాం..
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు..



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 21 అక్షరం న్యూస్:** పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన దళితులకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం నందనాగార్డెనులో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, దళితులకు ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని గుర్తు చేశారు. గూడు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ళు, ప్లాట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాకేంద్రంలో అంబేడ్కర్ భవన్ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో 6లక్షల 70వేల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారని, వాటిని అదిగమించి అభివృద్ధిని సాదించడానికి కొంత సమయం పడుతుందని, అప్పటి వరకు ప్రజలు ఓపిక పట్టాలని కోరారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవకముందే ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నా ఆరోపణలను ఆయన ఖండించారు. ఇచ్చిన మాటను నిలుపుకోవడంలో కాంగ్రెస్ తర్వాతే మిగతా పార్టీలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం విజయరమణారావుతో పాటు ధర్మపురి, మానకొండూరు ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మన్, కవ్వంపల్లి, సత్యనారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రామగుండం కార్పోరేషన్ మాజీ మేయర్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, సీనియర్ జర్నలిస్ట్ టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యామ్,ఆరెల్లి మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం, పోగుల రంగన్న ,ఆలయ ఫౌండేషన్ సీఈవో రమేష్ బాబు, నాయకులు అక్కపాక తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుగా హర్కర వేణుగోపాల్



జ్యోతి నగర్ జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పాత రామగుండం కు చెందిన హర్కర వేణుగోపాల్ రావును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రోటోకాల్ పబ్లిక్ రిలేషన్స్ విభాగానికి ఆయన ప్రభుత్వ సలహాదారుగా ఉంటారు. ప్రభుత్వ సలహాదారుగా నియామకం జరిగిన హర్కర వేణుగోపాల్ రావుకు కేబినెట్ ర్యాంక్ ఉంటుంది. 1989 నుంచి యువజన కాంగ్రెస్ నాయకుడుగా ఉన్న ఆర్కర వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉన్నారు 1992 కాలంలో రామగుండం నోటిఫైడ్ ఏరియా వైస్ చైర్మన్ గా పని చేశారు. రామగుండం లారీ యజమానుల సంఘం అధ్యక్షుడిగా కూడా ఆయన పని చేశారు. రాజకీయ లో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అగ్ర నాయకులతో సత్సంబంధాలు కలిగి చొరవ తీసుకునీ ఆకట్టుకునే నైపుణ్యం ఆయనకు పుష్కలంగా ఉంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆర్టికల్చర్ అగ్రికల్చర్ పాలకం మండల సభ్యుడిగా ఆయన కొనసాగారు. కాంగ్రెస్ పార్టీలో ప్రోటోకాల్ వైస్ చైర్మన్ గా చైర్మన్ గా ఆయన కొనసాగుతూ రాహుల్ గాంధీ సోనియా గాంధీ లాంటి అగ్ర నేతలు హైదరాబాద్కు వచ్చిన సమయంలో ఆయన ప్రోటోకాల్ చైర్మన్గా విమానాశ్రయం నుంచి స్వాగతం పలికి ప్రోటోకాల్ పాటించేవారు. గత 14 సంవత్సరాలుగా హైదరాబాద్ గాంధీ భవన్ లోనే ఆయన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఒక రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్నారు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నితుడు ఆయన ఉన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ధర్మపురి శ్రీనివాస్ పొన్నాల లక్ష్మయ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి హయాంలో కూడా ఆయన హైదరాబాద్లో పిసిసి లో ముఖ్య పదవుల్లో కొనసాగుతూ అందరి తలలో నాలుకలా ఉండేవారు. ప్రస్తుతం రాష్ట్ర సలహాదారుగా ఆయన నియమితులైన సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వివేక్ వెంకటస్వామి కూడా ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు.

# ఆదివాసీలకు దుస్తులు పంపిణీ..




**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 21:** వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం ఆధ్వర్యంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న గొత్తి కోయ గ్రామాలు రాళ్ళాపురం తిమ్మిరి గూడెం గ్రామాలకు చెందిన సుమారు 200 కుటుంబాలకు కొత్తగూడెం వాస్తవ్యులు కీర్తిశేషులు మొరిశెట్టి దుర్గా చందర్ రావు కీర్తిశేషులు మొరిశెట్టి సుధా జ్ఞాపకార్థం శ్రీ శ్రీనివాస వస్త్రాలయం పద్మావతి సిల్క్ అధినేతలు మొరిశెట్టి భవాని ప్రసాద్ మొరిశెట్టి నరసింహారావు సారధ్యంలో ఆదివాసీలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రాజగోపాల్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఐ రాజగోపాల్ చేతుల మీదుగా ఆదివాసి గిరిజనులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మొరిశెట్టి పూర్ణచంద్రరావు మొరిశెట్టి సుధారాణి కుమారులు శ్రీ శ్రీనివాస వస్త్రాలయం పద్మావతి సిల్క్స్ అధినేతలు భవానీ ప్రసాద్ నరసింహారావు మొరిశెట్టి భవాని ప్రసాద్ మొరిశెట్టి అనీష్ కుమార్ వాసవి క్లబ్ కొత్తగూడెం అధ్యక్షులు గుబ్బా శ్యామ్ గోపాల్ వాసవి వనిత విజయం కొత్తగూడెం క్లబ్ అధ్యక్షురాలు గుబ్బా భార్గవి మరియు సభ్యులు ముక్కా మధు నరేంద్రుల హేమంత్ చక్కా ఫణి డి అనిల్ కుమార్ కోయ్యడ నగేష్ బవిరిశెట్టి మనోహర్ వందనపు శ్రీలక్ష్మి బవిరిశెట్టి శైలజ డి అలైఖ్య చక్కా సంతోషి వనవాసి కళ్యాణ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి షహిమీర్ శ్రీనివాసరావు తెలంగాణ ప్రాంత కార్యకారిణి పెద్దాడపు ఆశా లత రాష్ట్ర సభ్యులు బందా స్వరూప రాణి జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ జిల్లా సంఘటన ప్రముఖ్ గొంది శోభన్ బాబు సహ కారదర్శి గోగికార్ రామలక్ష్మణ్ జవ్వాది మురళీకృష్ణ నిలయ అధ్యక్షుడు తాటి పాపారావు గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు సభ్యులు పాసిగంటి శ్రీదేవి ప్రవీణ్ అంగన్ వాడి టిచర్ సోడి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం అధ్యక్షులుగా బాబర్ సలీమ్ పాషా , ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్



**జ్యోతి నగర్ జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గంలోని 48 మజీదు కమిటీ సభ్యులతో ఆదివారం ఎన్ టి పి సి టౌన్ షిప్ లోని మజీద్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, రామగుండం నియోజకవర్గ ముస్లిం వెల్ఫేర్ కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా బాబర్ సలీమ్ పాషా, ప్రధానకార్యదర్శిగా రియాజ్ అహ్మద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ముస్లింల సమస్యలపై పోరాటం చేస్తూ , ప్రభుత్వం ద్వారా ముస్లింలకు అందాల్సిన పథకాలను అందించేదిశగా ముస్లిం వెల్ఫేర్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఆర్థికంగా,విద్యాపరంగా వెకబడిన ముస్లింలకు చేయూతనిచ్చే దిశగా కమిటీలోని ప్రతి సభ్యుడు పనిచేయాలని సూచించారు. ఈ కమిటీ లో ప్రతి మజీద్ నుండి ఐదు,ఆరుగురు సభ్యులను తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎండి ఆయాజ్ ఎండి షరీఫ్ అబ్దుల్ సమద్ నవాబ్ షేక్ అలీ సర్వర్ అత్తర్ ఎండి రఫీక్ సలీం బేగ్ అడ్వకేట్ ఓవర్ అహ్మద్ బాబు మీర్జాబేగ్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యకు స్పందించి మరమ్మతులు చేయించిన ఏఈ

- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ కిరణ్ బాబు, రైతులు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని పినపాక విద్యుత్ ఫీడర్ పరిధిలోని కొడవటిమెట్ట(రెడ్డిగూడెం) గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులకు గురైంది. ఈ విషయాన్ని రైతులు అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ కు సమాచారం ఇచ్చారు. స్పందించిన ఏఈ వెంటనే సంబంధిత లైన్మెన్ అధికారులకు విషయాన్ని చెప్పి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. ట్రాన్స్ ఫార్మర్ కు తక్షణమే మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు. అడిగిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన ఏఈ రాజేష్ కు, సిబ్బందికి సర్పంచ్ కిరణ్ బాబు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్) ఖమ్మం :** ఖమ్మం నగరంలోని స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రిని సాదరంగా ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ప్రత్యేక పూజల్లో మంత్రి పొంగులేటి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

## నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత....



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 21/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలంలోని రెడ్డి సేవా సంఘం 23వ సర్వసభ్య సమావేశాన్ని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం నాడు నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డి సేవా సంఘంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఏడుగురు విద్యార్థులకు 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం రెడ్డి సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా వరుసగా నాలుగు సార్లు అంబటి మహేందర్ రెడ్డిని,ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి సంజీవరెడ్డిని,కోశాధికారిగా మారం సమ్మిరెడ్డిని,ఉపాధ్యక్షులుగా బీరం గోపాలరెడ్డిని,పోలేపల్లి చెన్నారెడ్డిని,బీరం జైపాల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్త జగన్మోహన్ రెడ్డి,గంజి శ్రీనివాస్ రెడ్డి,ఆలేటి రమణారెడ్డి,బైరెడ్డి జగదీశ్ రెడ్డి,వేం శ్రీనివాస్ రెడ్డి,పొదిల నరసింహారెడ్డి,అంబటి యాకా రెడ్డి పాల్గొన్నారు...

## " లెనిన్ పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి ఆదర్శం "

- కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రస్తుత పాలకులపై పోరాటాలు ముమ్మరం చేయాలి
- శేషగిరిభవన్లో లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఎస్.కె.సాబీర్ పాషా



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.21/ అక్షరం టౌన్ న్యూస్ :** లెనిన్ అందించిన పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి, నేటితరం కమ్యూనిస్టు నాయకులకు, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పేర్కొన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ శత వర్ధంతిని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్లో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ నూరేళ్ళ కిందట అస్తమించిన లెనిన్ మార్క్స్ సిద్ధాంతాన్ని మరింత అధునీకరించడమేకాక అమలు చేసి తొలి విప్లవం తీసుకువచ్చిన ధీశాలి అని, మార్క్స్, ఏంగిల్స్ బోధనలను తన కాలానికి అనుగుణంగా సంపన్నం చేయడమేకాక ప్రపంచపు తొలి సామ్యవాద దుర్గంగా సోవియట్ యూనియన్ను స్థాపించిన వ్యూహకర్త, మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. బహుముఖ ప్రజ్ఞ, అపార అధ్యయనం, నిశితమైన సైద్ధాంతిక రచనలు అయన సొంతమని, ప్రజలకే అధికారం అందించడం, వారితో మమేకం కావడం లెనిన్ ప్రధాన సూత్రంగా పాటించి విజయం సాధించాడన్నారు. అవకాశవాద పోకడలపై పోరాటం, ఆశయాల పట్ల అవగాహన, ఆచరణలో అప్రమత్తత లెనిన్ మార్గమని పేర్కొన్నారు. దోపిడి రాజ్యాలకు ప్రత్యామ్నాయంగా శ్రామిక రాజ్యానికి అంకురార్పణ చేసిన అనితర సాధ్యుడు, మార్క్సిస్టు సిద్ధాంత సారాన్ని, చరిత్ర గమనాన్ని సవ్యంగా అర్థం చేసుకొని ఖచ్చితమైన సైద్ధాంతిక రాజకీయ వ్యూహాలను అనుసరించగలిగిన అగ్రగన్యుడు లెనిన్ అని అన్నారు. పేద, కార్మిక, కర్షకులకోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన నాటి అమరుల ఆశయాల స్ఫూర్తితో కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రస్తుత పాలకులపై పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మీనారాయణ, జాహెద్, రాము, లింగేశ్, బాజోజు రవి, జె శ్రీను, రాజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్ దూర విద్యా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కోఆర్డినేటర్





**ఖమ్మం/ వైరా జనవరి 21 (అక్షరంన్యూస్):** వైరా: ఠాగూర్ విద్యాసంస్థల లోని ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు సందర్శించి విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాపారావు, కోఆర్డినేటర్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ దూర విద్యా కేంద్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చదువు మధ్యలో మానేసిన వారి కోసం ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించిందని దానిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఆదివారం జరిగే ప్రతిరోజు క్లాసుకి హాజరై తమ నైపుణ్యాన్ని పెంచుకొని మంచి మార్కులు సాధించటం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. చదువు మధ్యలో మానివేసిన వారి కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. స్థానికంగా ఉన్న వైరా ఠాగూర్ దూర విద్యా కేంద్రం ఫలితాలలో అగ్రస్థానంలో ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు గారు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్,అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు,కౌన్సిలర్స్ లింగారావు, నాగలక్ష్మి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రకృతి ప్రేమికుడు మొక్కల వెంకటయ్య కు పుత్రవియోగం"

- వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన పలువురు ప్రముఖుల



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.21/ అక్షరం టౌన్ న్యూస్:** ప్రముఖ పర్యావరణ వేత్త, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్, విశ్రాంత సింగరేణి అధికారి మొక్కల వెంకటయ్య కుమారుడు రాయి నగేష్ కుమార్ (45) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ప్రకృతి ప్రేమికుడు వెంకటయ్య పట్టణంలో అందరికి సుపరిచితుడు కావడంతో కొత్తగూడెం ఎన్సిబి నగర్ లోని ఆయన ఇంటి వద్ద విషాద ఛాయలు నెలకొన్నాయి. వెంకటయ్య లక్ష్మి దంపతులను పలువురు ప్రముఖులు పరామర్శించి, మృతుడు నగేష్ కు ఘన నివాళులు అర్పించారు. వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చిన వారిలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ సముజ్వల, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సమున్నత , భారత ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ తెలంగాణ సహాయ అధికారి కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జేబి శౌరి, ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకులు అప్పారావు, ప్రముఖ కవి రచయిత బళ్ళెం సామ్యూల్, సింగరేణి సంస్థ ఏజీఎం గోనె శ్రీకాంత్, డిజిఎం చంద్రశేఖర్, తెలంగాణ టుడే ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి జేమ్స్ అడ్విన్, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వార్డు కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మి, పట్టణంలోని ప్రముఖ వైద్యులు జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు, శ్యామలాంబ, నరేందర్, ఇరుకు బాబురావు, రోడ్లు భవనాల శాఖ జిల్లా ఉన్నతాధికారి బిమ్లా , వివిధ కార్మిక సంఘాల నాయకులు దమ్మాలపాటి శేషయ్య, రజాక్, కాపు కృష్ణ, వీరస్వామి, వెంకట్, గుత్తుల శ్రీనివాస్, గౌస్, వెంకటయ్య పర్యావరణ అనుచరులు సతీష్, శిరీష, నీలవేణి ,సిరి, బోయినపల్లి సురేష్, కూరపాటి సుదర్శన్ రాజు, గుత్తుల శ్రీనివాస్, శ్రీరంగం సంపత్, పర్వీన్, బండి విజయ్, దస్తగిరి, బాలు, భూపేష్, తూముల శ్రీనివాస్ నబి సాహెబ్, బండి విజయభాస్కర్, ముత్యాల రాజేష్, బ్రహ్మం, బాసిత్ ఎంఎ, ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు కేహెచ్ ప్రసాద్, ప్రకృతి ప్రేమికులు సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, శంకర్, దాట్ల వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, బిక్కులాల్, బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షురాలు కమలారని, స్థానిక ప్రజా ప్రతినిధులు లగడపాటి రమేష్, సువాలీ, రవి, యువ న్యాయవాదులు మారపాక రమేష్, సంకు బాపన అనుదీప్,ప్రముఖ సింగర్ వెంకటమిత్యంతో పాటు వెంకటయ్య బంధుమిత్రులు అనుచరులు స్నేహితులు వందలాదిమంది పాల్గొని వారి పరామర్శించారు కాగా నగేష్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం నిర్వహించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఉనికి కోసమే బీఆర్ఎస్ పాకులాట..



- కాంగ్రెస్ జెట్ స్పీడ్ ప్రభుత్వం, బీఆర్ఎస్ స్పీడ్ బ్రేకర్లు ఏం చేయలేవ్ : బీపీ నాయక్

**ఖమ్మం/ వైరా జనవరి 21 (అక్షరంన్యూస్):** చింత చచ్చినా పులుపు చావలేదని, బీఆర్ఎస్ పార్టీ వద్దని 100 మీటర్ల గోతిలో పాతిపెట్టినా కేటీఆర్ లో ఇంకా అహంకారం తగ్గలేదని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ ఎద్దేవా చేశారు. విద్యుత్ వ్యవస్థలో వేల కోట్లు దుర్వినియోగం చేసి మొత్తం వ్యవస్థ నే భ్రష్టు పట్టించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలు కరెంటు బిల్లులు కట్టొద్దని మాట్లాడటం చూస్తే దయ్యాలు వేదంతాలు వల్లించినట్లు ఉందని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీలను ఆదరించి ప్రజా పాలన తీసుకొచ్చిన ప్రజలకు ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి కూడా కచ్చితంగా అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని, ఇచ్చిన హామీలను 10 సంవత్సరాలలో కూడా పూర్తి చేయని చరిత్ర వారిదని, ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు హామీలను నెరవేర్చిన జెట్ స్పీడున్న ప్రభుత్వం మాదని, కెసిఆర్,కేటీఆర్ స్పీడ్ బ్రేకర్లు ఏం చేయలేవని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని, ఎన్ని కుయుక్తులు పన్నినా, కారు కూతలు కూసినా కాంగ్రెస్ పార్టీ 14 సీట్లను గెలుచుకుంటుందని, బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలోనే ఉంటుందని జోస్యం చెప్పారు.

# ఎన్టిపిసిలో జెమ్-2023 ఫాలో-అప్ వర్క్‌షాప్ ముగింపు






**జ్యోతి నగర్ జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న బాలిక సాధికారత మిషన్ 2023 ఫాలో వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం ఉద్యోగి అభివృద్ధి కేంద్రం ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. ఈ వేడుక దీప్తి మహిళా సమితి ఉపాధ్యక్షురాలు ఉర్ధ్వాస్వాలాదేశాయ్ జ్యోతి ప్రజ్వలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు హాజరయ్యారు. జెం కార్యక్రమంలో శిక్షణ పొందిన బాలికలు యోగా, ప్రసంగాలు, ముఖా వినయం షోలు మరియు డ్యాన్స్ యాక్ట్‌తో సహా విభిన్న ప్రదర్శనలను ప్రదర్శించారు.

అనంతరం కేదార్ రంజన్ పాండు అమ్మాయిలు ఎంతో ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ప్రదర్శించిన అన్ని ప్రదర్శనలను కొనియాడారు. అలాగే వర్క్‌షాప్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రతి ఒక్కరినీ అభినందించారు.

జెం బాలికలందరికీ సర్టిఫికెట్లు మరియు ట్రాక్‌సూట్‌ల పంపిణీతో సెషన్ ముగిసింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు అఖిల్ కుమార్ దేశాయ్ అనిల్ కుమార్ ఏజీఎం హెచ్‌ఆర్ విజయ్ కుమార్ సిద్ధర్ ప్రశాంత్ సామ్యూల్ యుగంధర్ 54 మంది బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వాసులకు దక్కిన అరుదైన గౌరవం

- నాడు బాబ్రీ మసీదు విధ్వంసంలో తండ్రి.
- నేడు రామ మందిర నిర్మాణంలో తనయుల చేయూత.
- జంగ చక్రధర్ రెడ్డి కుటుంబానికి అభినందనలు.



**పెద్దపల్లి టౌన్ జనవరి 21 అక్షరం న్యూస్:** నాడు బాబ్రీ మసీద్ కూల్చివేతలో తండ్రి ముఖ్య పాత్ర పోషించగా, నేడు రామ మందిరం నిర్మాణానికి తనయులు చేయూతనందించి అభినందనలు పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లికి చెందిన జంగా చక్రధర్ రెడ్డి 1992 డిసెంబర్ 6న అయోధ్యలో బాబ్రీ మసీద్ కూల్చివేత విద్వంతంలో పాల్గొనగా నేడు ఆయన కుమారుడు జంగా అభిరామి రెడ్డి, చిన్నారులు జంగ సాయి స్నేహితుడి వారు దాచుకున్న డబ్బులను రామమందిర నిర్మాణానికి విరాళం గా అందించి పలువురితో అభినందనలు పొందుతున్నారు.అయోధ్యలో వివాదాస్పద బాబ్రీ మసీద్ కూల్చివేతలో 1992 డిసెంబర్ 6న జంగ చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు 1990 లో ఉత్తరప్రదేశ్ లో మలయాళం సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అయోధ్యలో కర సేవకు బయలుదేరిన కర సేవకులను మలయాళం సింగ్ ప్రభుత్వం ముందస్తుగా రైలులో ఉత్తరప్రదేశ్ చేరుకోగానే కర సేవకులను అరెస్టు చేసి జైలులో పెట్టి అయోధ్యకు వెళ్లకుండా అడ్డుకున్నారు. అట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని 1992 నవంబర్ 23 న కొంతమంది రామ్ భక్తులను కర సేవకులను ముందస్తుగా ప్రయాణికుల వారిగా ఎవరికి అనుమానం రాకుండా అయోధ్యకు కొన్ని రోజుల ముందే పంపించారు. అయోధ్యకు ముందస్తుగా వెళ్లిన వాళ్లలో పెద్దపల్లి పట్టణానికి చెందిన జంగచక్రధర్ రెడ్డి ఉన్నారు. 1992లో బిజెపి ప్రభుత్వం కళ్యాణ్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నా సమయంలో అయోధ్యకు బయలుదేరిన కర సేవకులను ఎక్కడ ఆపలేదు. 1992 డిసెంబర్ 6 వరకు అయోధ్యలోనే ఉండి బాబ్రీ మసీదు విధ్వంసంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జంగా చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు.ఆ తరువాత 2023 లో అయోధ్యలో గుడి నిర్మాణంలో భాగంగా చక్రధర్ రెడ్డి కుమారుడైన జంగా అభిరామిరెడ్డి, జంగ సాయి స్నేహిత్ రెడ్డి లు వారు దాచుకున్న డబ్బులను సేవ భావంతో రాముని పై అభిమానంతో అయోధ్య గుడి నిర్మాణం కోసం విరాళంగా భక్తి భావాన్ని చాటుకున్నారు. అయోధ్య రామయ్య ఆలయ నిర్మాణంలో ఒక హిందువుగా తన కుటుంబం భాగస్వాములు కావడంతో జంగ చక్రధర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు తండ్రి, నేడు తనయులు రామ మందిర నిర్మాణం కోసం భక్తి భావాన్ని చాటి, విరాళాలు అందించి, తమ వంతు సహాయ సహకారాలు అందించిన జంగా చక్రధర్ రెడ్డి కుటుంబాన్ని పలువురు అభినందిస్తున్నారు.

# రాజన్న సన్నిధిలో రాములోరి అఖండ విజయ యాత్ర...!







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 21 (అక్షరం న్యూస్):** అఖండ భారతావని ఎదురుచూస్తున్న అద్భుత ఘట్టం 500 ఏళ్ల నాటి నిరీక్షణకు జరపడుతున్న అయోధ్య శ్రీ రామ జన్మభూమి శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో శ్రీ రామ జన్మభూమి తీర్థాక్షత్ర ట్రస్ట్ వేములవాడ మరియు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని విజయ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య వక్త ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ సందీప్ మాట్లాడుతూ రాముడి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని 500 ఏండ్ల నిరీక్షణకు తెరపడుతున్న నేపథ్యంలో (22-1-2024) సోమవారం అనగా ఈజున ప్రతి ఒక్క హిందువు తన ఇంట్లో రామజ్యోతి వెలిగించి ఆ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అలాగే ఎందరో ఆత్మబలిదానాలను గావించి తెచ్చుకున్న ఈ విజయంలో వారిని కూడా స్మరిస్తూ ఈనాటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు అలాగే మొదటి మరియు రెండోసారి కరసేవకులుగా వెళ్లిన ఘర్షకుర్తి వెంకన్న ని కొండం పుల్లారెడ్డి ని సంఘ సభ్యులు ఘనంగా శాలువాద సత్కరించరు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పలువురు వార్డ్ కౌన్సిలర్లు ప్రజాప్రతితులు శ్రీ రామ జన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ సభ్యులు హిందూ ఉత్సవ సమితి , విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు క్రికెట్ పోటీలు ప్రారంభించిన న్యాయమూర్తి





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 21/అక్షరం న్యూస్:** నిత్యం కేసులతో పోరాడే న్యాయవాదులకు రానున్న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీ లు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో న్యాయ వాదుల క్రికెట్ పోటీలను మొదటి ఆదనపు జడ్జి దుర్గం గణేష్ ఉదయం10 గంటలకు టాస్ వేసి ప్రారంభించారు.తర్వాత జడ్జి గారికి అసోసియేషన్ అధ్యక్షులు చక్రపాణి క్రీడాకారులను పరిచయం చేశారు.ఏ,బి రెండు జట్లుగా,ఏ.జట్టుకు రంగు శ్రీనివాస్ కెప్టెన్ గా బి. జట్టుకు ఏ ప్రదీప్ కుమార్ కెప్టెన్ గా రెండు జట్లకు నేతృత్వం వహించారు.రంగు శ్రీనివాస్ ఏ జట్టు విజేతలుగా నిలిచారు.ఇట్టి పోటీలకు కీర్తిశేషులు భూస లక్ష్మయ్య ట్రస్ట్ అధ్యక్షులు భూస ప్రదీప్ కుమార్ నాగేందర్ ,శ్రావణి,రాజకుమార్ ల ఆధ్వర్యంలో ఆటగాళ్లకు లంచ్ ఏర్పాటు చేశారు.న్యాయవాదులు మురళిదర్ యాదవ్,గజ్జెల్లి వెంకటేశ్వర్లు ఆటగాళ్లకు పండ్లు,కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోడ సమ్మయ్య,క్రీడాకార్యదర్శి రంగు శ్రీనివాస్,కోశాధికారి ఉమర్,గోసిక ప్రకాష్. ప్రదీప్ కుమార్,పెట్టేం వేంకటేశ్వర్లు మొదలగు కమిటి సభ్యులు శైలజ,పూర్మ శ్రీనివాస్,కిషన్ రావు,చంద్రశేఖర్ దాదా సలామ్,వరలక్ష్మి,ప్రసన్న,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమాజంలో మనిషి విలువను విస్తరింప చేసేది లయనిజం..

- అయోధ్య నిర్మాణం చారిత్రాత్మకమైనది: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి. రమేష్

**ఖమ్మం/తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్):** సమాజంలో మనిషి విలువను విస్తరింప చేసేది ఖ్యాతిని పెంచేది లయనిజమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ అన్నారు. ఆదివారం ఇవి రమేష్ మాట్లాడుతూ సోమవారం నాడు జరిగే అయోధ్య శ్రీ రామాలయం ప్రాణ ప్రతిష్ట మహోత్సవం చారిత్రాత్మకమైన ఘట్టమని, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అంశమని అన్నారు. దశాబ్దాల కల నెరవేరుతుందని ఈ కళ నెరవేరే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తో పాటు ప్రజలందరికీ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నన్ను సమాజంలో గర్వించే విధంగా ఒక ఉన్నత స్థానాన్ని లయన్స్ క్లబ్ లయనిజం నిలబెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంతో భాగస్వాములు కావాలన్నారు. అయోధ్య ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున జైశ్రీరామ్ అని ముద్రించిన జెండాలను పంపిణీ చేయడంతో పాటు ప్రతి ఊరిలో గోడపత్రికలను అంటించారు అంటించడం జరిగిందని తెలిపారు. సోమవారం ప్రతి ఇంటి మీద శ్రీరాముని జెండా ఎగరవేయాలని శ్రీరాముని రక్ష పొందాలని ప్రతి ఒక్కరూ శ్రీరాముని పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని టీవీలు ద్వారా తొలగించాలని దీపారాధన చేయాలని ఇవి రమేష్ అన్నారు.




## మాదిగ ఉపకులాల ఎంపీ అభ్యర్థులకే మద్దతు బొంకూరి కైలాసం




**పెద్దపల్లి టౌన్ జనవరి 21 అక్షరం న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ ఉపకులాలకు చెందిన వారికి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా మద్దతు తెలుపుతామని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం తెలిపారు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొందరు మాదిగ వర్గానికి మద్దతు ఇస్తున్నామని ప్రకటిస్తూ ఉపకులాలను విస్మరిస్తున్నారని అన్నారు మాదిగ ఉపకులాల్లో 59 కులాలకు ఎంపీ అభ్యర్థులుగా పోటీచేసే అవకాశం దక్కాలని ఆకాంక్షించారు 59 కులాల్లో ఏకులానికి ఎంపీ అభ్యర్థులుగా అవకాశం వస్తే సహకరించి గెలిపించుకోవాలని ఎస్సీ వర్గాలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షుడు కండె కరుణాకర్ దుస్స అశోక్ కుమార్ జనగామ జనార్ధన్ వడ్డేపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## యాదవ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై వంశీధర్...



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 21/అక్షరం న్యూస్:**(తెలంగాణ యాదవ మహాసభ కేసముద్రం మండల అధ్యక్షులు కాసు సాయి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను కేసముద్రం పోలిస్ స్టేషన్ లో ఎస్సై మండ వంశీధర్ చేతుల మీదుగా ఆదివారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్,కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి జున్ను రాకేష్ యాదవ్,మహబూబాద్ టివైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాకేష్ యాదవ్,మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి...

- తేల్లాకుల సందీప్ శైలజ



**ఖమ్మం /వైరా జనవరి 21 (అక్షరంన్యూస్):** సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై వారికి చేతనేనంత చేయుత అందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, పెద విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించడం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెల్లాకుల సందీప్ శైలజ దంపతులు అన్నారు. ఆదివారం వారి కూతురు పాన్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో పాల్గొన్న తేలకుల సందీప్ శైలజ దంపతులు మాట్లాడుతూ మనం సంపాదించిన దానిలో మన స్థాయికి తగ్గ విధంగా చేతనైనంత ఆర్థిక సాయం ఆపదలో ఉన్న వారికి అందించి ఆర్థిక చేయూత అందించాలని అది మనకు ఎంతో సంతృప్తినందిస్తుందని, అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలి అని వారు తెలిపారు.. కూతురు పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చేయూతను అందించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ మొక్కలు తీర్చుకున్న ఎమ్మెల్యేకోరం కనకయ్య,,

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కుటుంబ సమేతంగా మరియు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం మేడారం సమ్మక్క సారలమ్మని దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్దదైన మేడారం సమ్మక్క సారక్క జాతర కు దేశం నలుమూలల నుండి దాదాపు కోటి మందికి పైగా హాజరు అవుతారని, ఈ జాతర కార్యక్రమ%శీ% వచ్చేనెల 21 నుండి ప్రారంభమవుతుందని, తెలంగాణ ప్రభుత్వం మేడారం అభివృద్ధికి, జాతర సందర్భంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా సౌకర్యాలు భారీగా ఏర్పాటు చేసిందని, ఎన్నో మహిమలు కలిగిన చల్లని తల్లి తెలంగాణ వన దేవతను ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆరోగ్యంగా జీవించాలని, కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జగన్నాథ రెడ్డి, బత్తుల వీరబాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్, నల్లమోతు లక్ష్మయ్య,కొండాయి గూడెం మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎల్ హెచ్ పి ఎస్ మండలాధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు బానోత్ నరసింహ నాయక్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించిన సర్పంచ్



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జనవరి 21 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం పూర్తికావస్తున్న సందర్భంలో మండల కేంద్రంలోని దత్త సాయి ఫంక్షన్ హాల్ లో సన్మానం కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు,అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు శాలువాలతో సన్మానించి వారు చేస్తున్న సేవలు కొనియాడారు.జాతీయ స్థాయి లో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు పొందటం వారి సేవతోనే సాధ్యమైందన్నారు.కరోనా సమయంలో వారు చేసిన సేవలను మరోమారు గుర్తు చేశారు.వారితో పాటు పాలకవర్గ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ జాతీయస్థాయిలో రాణించడానికి సహకరించిన పాలకవర్గానికి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో గోల్డ్ మెడల్స్ సాధించిన టేకులపల్లి గురుకుల విద్యార్థినిలు..




**ఖమ్మం /తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా మధిరలో స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ఖమ్మం టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అండర్ 14 నందు పి.శ్రీవల్లి,అండర్ 13 బి.దివ్య 2 గోల్డ్ మెడల్స్ అలాగే టి.పుణ్యశ్రీ,వి. వర్షిత లు2 సిల్వర్ మెడల్ లు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలను,కరాటే మాస్టర్ రామకృష్ణను ప్రిన్సిపాల్ మైథిలి,వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల రమణ అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బీఆర్ఎస్ పార్టీలో నుండి 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్):** రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మలీదు జగన్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జోనెబోయిన పాపులు ఆధ్వర్యంలోబీఆర్ఎస్ పార్టీకి చెందిన అల్లం వీరయ్య, యస్కే మధార్,నీలం నాగేశ్వరరావు, నిషాకర్ రెడ్డి, నీలం వీరబాబు,తూము నాగరాజు, కాంపాటి శ్రీనుతో సహా ఇరవై కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, పుల్లయ్య, వెంకటరెడ్డి, నర్సిరెడ్డి ,నీలం రమేష్, యస్కే బిక్కు,తోట మల్లిఖార్జున్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలి

- గంగారం తహాశీల్దార్ రాము




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 21(అక్షరం న్యూస్):** తర్వలో జరగనున్న శాసన మండలి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని తహాశీల్దార్ రాము తెలిపారు ఆదివారం మండలంలోని కోమట్లగూడెం బావురుగోండ చింతగూడెం జంగాల పల్లి తదితర గ్రామాల్లో బిఎల్ఓల ఆధ్వర్యంలో జరిగే కొత్త ఓటర్ల నమోదు డెత్ సవరణలను పరిశీలించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన యువతీ యువకులందరూ పోలింగ్ స్టేషన్ ల వద్ద జరిగే బిఎల్ఓల వద్ద కొత్త గా ఓటర్ల నమోదు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బిఎల్ఓలు పలువురు పాల్గొన్నారు

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు సామాగ్రి వితరణ..




**ఖమ్మం/ వైరా జనవరి 21 (అక్షరంన్యూస్):** అంగన్వాడి కేంద్రాలు కు కావలసిన అన్ని వసతులు కల్పించగలిగినట్లయితే చిన్నారులను భావిభారత నిర్మాతలుగా తీర్చిదిద్దవచ్చు అని, గతంలో పలు అంగన్వాడీ కేంద్రాలకు వివిధ రకాలైన వసతులు సామాగ్రి సమకూర్చనామని లయన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధు, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన దుద్దుపూడి అంగన్వాడి కేంద్రం నందు తెల్లాకుల సందీప్ శైలజ దంపతుల కుమార్తె పాన్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి ఐరన్ రాక్ మరియు విద్యార్థుల విద్యాభివృద్ధి పెంపొందించడానికి అవసరమయ్యే టీచింగ్ మెటీరియల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, తాడికొండ రాము, చింతొజు నాగేశ్వరరావు, సీత, కన్యదారి హనుమాయమ్మ, కట్ల సురేష్, పులి కృష్ణార్జునరావ్, తెల్లాకుల సందీప్ శైలజ, పాన్యశ్రీ, అంగన్వాడి ఉపాధ్యాయులు అరుణ గ్రామస్తులు తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొని పాన్యశ్రీని అభినందించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ప్రారంభమైన న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్





- క్రికెట్ పోటీలను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి : వసంత్ పటేల్

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /జనవరి.21/ అక్షరం లీగల్ న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ బౌలింగ్ చేయగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పటేల్ బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. రుద్రంపూర్ లోని సింగరేణి నిర్మించిన ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా ప్రాంగణం, పాల లచమ్మ గ్రౌండ్ లో న్యాయవాదులు ,కోర్టు సిబ్బంది మధ్య క్రికెట్ టోర్నమెంట్ జయప్రదంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీల ప్రారంభానికి ముందు జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పటేల్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం వారు క్రీడలను ప్రోత్సహించడంలో ముందు వరుసలో ఉన్నారని, ఫ్లడ్ లైట్లతో కూడిన గ్రౌండ్స్ నందు డే అండ్ నైట్ మ్యాచ్ లను కూడా ఆడుటకు వీలుగా ఉన్న ప్రాంగణాన్ని బార్ అసోసియేషన్ క్రీడలకు అనుమతించినందుకు, కొత్తగూడెం ఏరియా సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. క్రికెట్ ఆడటకు కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేసినందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి. భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా యాక్టింగ్ జనరల్ మేనేజర్ బి. రవీందర్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, గౌతంఖని ఓపెన్ కాస్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.వి. మధుకర్ డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎం. శ్రావణ్ కుమార్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, మాజీ అధ్యక్షుడు అనుబ్రోలు రాం ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాధాకృష్ణ మూర్తి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ లెనిన్ ఆశయాల వెలుగులో ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం





- జేవి చలపతిరావు సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 21/అక్షరం న్యూస్:** సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని ఐ.ఎఫ్.టి.యు కార్యాలయం లో మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కమ్యూనిస్టు సిద్ధాంతకర్త కామ్రేడ్ వి ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ జె.వి చలపతిరావు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కష్టజీవుల విముక్తి కోసం మార్క్స్, ఎంగిల్స్ లు సిద్ధాంతాన్ని రూపొందిస్తే ఆ సిద్ధాంతం వెలుగులో కామ్రేడ్ లెనిన్ 1917లో విప్లవాన్ని తీసుకొచ్చారు.అదే అక్టోబర్ విప్లవం అని అంటారు.జార్ చక్రవర్తుల నిరంకుశ పాలనలో ఆ దేశ ప్రజలను అణచివేత, హింసకు గురిచేస్తూ ప్రజలను బానిసలుగా మార్చి తినడానికి లేని పరిస్థితుల్లో ప్రజలందరినీ విప్లవానికి సన్నద్ధం చేసి ఆ ప్రజల్ని పోరాటాల వైపు నడిపించి విప్లవాన్ని తీసుకొచీన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని 1917 అక్టోబర్ (నవంబర్ 7) విప్లవం అంటారు.ఆ విప్లవం విజయం సాధించి ఆ దేశంలో మొట్ట మొదటి సారిగా ప్రపంచం లో కమ్యూనిస్టు సిద్ధాంతం వెలుగులో సోషలిస్టు విజయాన్ని సాధించిన చరిత్ర కామ్రేడ్ లేనిన్ దని అన్నారు.1917లో విప్లవ విజయాన్ని సాధించి 1924 జనవరి 21న మరణించాడు.

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి ప్రజలకు విముక్తి కలిగించిన వ్యక్తి కామ్రేడ్ లేనినని ఆయన ఆశయ సాధన కోసం ఈ దేశంలో ఉన్నటువంటి ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ ఈ దేశంలో సోషలిస్టు విజయాన్ని సాధించే లక్ష్యంతో పోరాట కర్తవ్యాలను రూపొందించుకొని ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సభ కు పార్టీ జిల్లా నాయకులు ఈ నరేష్ అధ్యక్షత వహించగా సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కే రాజన్న, పార్టీ జిల్లా నాయకులు ఐ కృష్ణ, ఏ వెంకన్న, బి అశోక్, చిలుక శంకర్, కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి, డివిజన్ నాయకులు కే జ్యోతి,బి బుచన్న,ఎం దుర్గయ్య,ఎస్ రాజన్న,డి బుచ్చమ్మ,పీ రమేష్,ఎం కొమరయ్య,ఎడ్ల రవికుమార్,అరుముల్ల తిరుపతి,కే దర్మెందర్,ఎస్ తిరుపతి,కే ఎల్లయ్య, బాలకృష్ణ,వి సాంబయ్య,జే రాజన్న,ఆర్ రాయమల్లు, బి కొమరయ్య,రాయ మల్లమ్మ,వి రాజనర్సు,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ ఛైర్మన్ శేషగిరిరావు అవినీతి అక్రమాలపై కేసులు నమోదుచేయాలి..

- దొంగ పహాణీలతో భారీగా రుణాలు పొందారు...ఛైర్మన్ పదవికి అనర్హుడు
- విలేఖరుల సమావేశంలో గంగదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు




**ఖమ్మం/ తల్లాడ జనవరి 21 (అక్షరంన్యూస్ ):** డిసిఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు తన పదవిని అడ్డుపెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని ఛైర్మన్ పదవికి అనర్హులుగా ప్రకటించి అతనిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదుచేయాలని గంగదేవిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్లు పాసంగులపాటి లక్ష్మినారాయణ, పొనుగోటి రమేష్‌బాబు, షేక్ బ్రహ్మం, లక్ష్మిదేవిలు ఆరోపించారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాయల శేషగిరిరావు తన కుటుంబ సభ్యులకు ఎటువంటి భూమి లేనప్పటికీ దొంగ పహణీలు సృంష్టించి పెద్దఎత్తున రుణాలు తీసుకున్నారని విమర్శించారు. రాయల దయానా భర్త రేవంత్ కుమార్ పేరుతో 3 ఎకరాలు, రాయల యమున భర్త రఘునందన్ ఖాతా నెంబర్ 1838తో భారీగా రుణాలు పొందారని అదేవిధంగా రాయల శేషగిరిరావు, రాయల రేవంత్ కుమార్, రాయల పద్మావతి పేరులతో రుణాలు పొందారని ఆరోపించారు. జిల్లా సహకార సంఘం బ్యాంకు నుండి 2018 అక్టోబర్ 24న 27లక్షల వాహన రుణం రాయల శేషగిరిరావు పొందారని ఆరోపించారు. ఈ రుణం గత సంవత్సరం జనవరి 24లోగా చెల్లించాల్సి ఉండగా నేటికి ఇంకా 25 లక్షల 93వేల 969రూపాలయలు చెల్లించకుండా ఎగనామం పెట్టాడని అతనికి నోటీసులు ఇచ్చినా కూడా బాకీ చెల్లించలేదని, అదీకాక అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తన పదవిని అంటుపెట్టుకొని ప్రజాధనాన్ని కాజేశాడని ఆరోపించారు. దొంగ పహాణీలు సృష్టించి గంగదేవిపాడు సొసైటీలో రుణాలు పొంది విదేశాలకు పారిపోయిన రాయల దయానా భర్త రేవంత్‌కుమార్ పాస్ పోర్టు వీసాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. డిసిఎంఎస్ ఛైర్మన్‌గా ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడిన రాయల శేషగిరిరావుపై సివిల్ , క్రిమినల్ కేసులు నమోదుచేసి ఆ పదవికి అనర్హుడని అధికార యంత్రాంగం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కన్నెపోగు రుక్మిణి, జి వెంకట్, వి రాములు, సిహెచ్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత...!







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 21 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం రోజున దర్శించుకోవడానికి వచ్చిన ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత కుటుంబ సమేతంగా శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ ,ఆలయ అధికారులు,అర్చకులు ఘన స్వాగతం పలికారు.అర్చక స్వాములు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్ అందజేశారు. వారి వెంట వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ కోర్టు సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609